
తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...
హైదరాబాద్
శుక్రవారం
15 మార్చి 2024
సంపుటి : 01
సంచిక : 287
పేజీలు : 8
వెల రూ.5.00
Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

## భూదాన్ భూముల అక్రమాలపై ప్రభుత్వం కొరడా

- మైహోమ్, కీర్తి సిమెంట్స్ కు నోటీసులు జారీ



2 లో

## ఏక్షణంలోనైనా ఎన్నికల షెడ్యూల్

- కసరత్తు చేస్తున్న కేంద్ర ఎన్నికల సంఘం




2 లో




# పేదల భవిష్యత్‌పై చంద్రబాబు యుద్ధం



- కూటమి పేరుతో వస్తున్న వారి నిజస్వరూపం గుర్తించండి
- ప్రజాసంక్షేమం కొనసాగాలంటే వైకాపా గెలవాలి
- 14 ఏళ్లు సిఎంగా చంద్రబాబు చేసిందేమిటో చూడండి
- పవన్ కళ్యాణ్ ఓ మ్యారేజ్ స్టార్ మాత్రమే
- బనగానపల్లిలో ఇబిసి నేస్తం నిధులు విడుదల
- చంద్రబాబు, పవన్‌లపై జగన్ ఘాటు విమర్శలు

తరంగాలు నంద్యాల,

పేదల భవిష్యత్తుపై యుద్ధానికి చంద్రబాబు కూటమి మరోసారి సిద్ధమైందని.. ఈ ఎన్నికల్లో ఓటు అనే దివ్యాస్త్రాన్ని వాళ్ల మీద జాగ్రత్తగా ప్రయోగించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు పిలుపు ఇచ్చారు. పేద ప్రజలకు చేస్తున్న సంక్షేమాన్ని కొనసాగిం చాలంటే వైకాపా మళ్లీ గెలవాల్సి ఉందన్నారు. బనగానప్లలెలో వైఎస్సార్ ఈబీసీ నేస్తం నిధుల విడుదల సందర్భంగా చంద్రబాబు, దత్తపుత్రుడు, ఎల్లో మీడియాపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మరోవంక.. మనకు ప్రతిపక్షంగా ఉన్న -మిగతా 2 లో



## దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

- మోడీ వల్లనే ఇది సాధ్యం అయ్యింది
- బీజేపీ మల్కాజిగిరి అభ్యర్థి ఈటల రాజేందర్

హైదరాబాద్,దేశాన్ని అన్ని రంగాల్లో మోదీ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని, ప్రపంచ దేశాలన్నీ మోదీకి రెడ్ కార్పెట్ వేసి స్వాగతం పలుకుతున్నాయని బీజేపీ మల్కాజిగిరి అభ్యర్థి, మాజీ మంత్రి ఈటల రాజేందర్ పేర్కొన్నారు. దేశానికి మోడీ పాలనే శరణ్యమని అన్నారు. ప్రపంచ దేశాలు కూడా మోడీ నాయకత్వంపై నమ్మకంతో ఉన్నాయని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మన్సూరాబాద్- బండ్లగూడ రోడ్డులోని మహవీర్ హరిణ వనస్థలి పార్కులో మార్నింగ్ వాకర్స్‌తో సమావేశం నిర్వహించారు. త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో తనకు మద్దతుగా నిలవాలని వాకర్స్‌ను కోరారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ.. మరోసారి మోదీ ప్రభుత్వమే రావాలని దేశమంతా కోరుకుంటుందని, రాష్ట్రంలోనూ మెజారిటీ సీట్లు బీజేపీయే -మిగతా 2 లో

## సిఎఎను వెనక్కి తీసుకునే ప్రసక్తి లేదు



- ఇది ఎవరికీ వ్యతిరేకం కాదన్న హోంమంత్రి
- విపక్షాల వాదనల్లో అర్థం లేదన్న అమిత్ షా
- 370 ఆర్టికల్ రద్దు సమయంలోనూ ఇలాగే చేశారి విమర్శలు

తరంగాలు-న్యూఢిల్లీ

సీఏఏను ఎప్పటికీ వెనక్కి తీసుకోబోమని హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. రాజ్యాంగం ప్రకారం ఏ దేశ ముస్లింలైనా భారతీయ పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల వేళ కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)పై ప్రతిపక్షాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ప్రతిపక్ష కాంగ్రెస్ సహా తృణమూల్, సీపీఐ, ఆప్, సమాజ్‌వాదీ, డీఎంకే తదితర పార్టీలు ఈ చట్టాన్ని ఇప్పటికే వ్యతిరేకించాయి. తమ రాష్ట్రాల్లో ఈ చట్టాన్ని అమలు చేయబోమని స్పష్టం చేస్తున్నాయి. ఈ చట్టాన్ని కేంద్రం వెంటనే వెనక్కి తీసుకోవాలని -మిగతా 2 లో



## పార్లమెంట్‌ను ఎలా ఆదేశించగలం: ఏపీ హైకోర్టు

-హైదరాబాద్ ఉమ్మడి రాజధాని పిల్ కొట్టివేత

విజయవాడ,: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు హైదరాబాద్ ను మరో పదేళ్లు ఉమ్మడి రాజధానిగా ఉంచేలా చట్టం తీసుకురావాల్సిందిగా కేంద్ర హోం శాఖను ఆదేశించాలని దాఖలైన పిల్ ను హై కోర్టు కొట్టివేసింది. ఉమ్మడి రాజధానిపై పార్లమెంట్ ను ఎలా ఆదేశించగలమని హై కోర్టు ప్రశ్నించింది. తమకుకూడా కొన్ని పరిమితులుంటాయని, రాజధాని అంశంపై ఆదేశాలు ఇవ్వడం -మిగతా 2 లో

## రాష్ట్రపతి ముర్ముకు చేరిన జమిలి వివరాలు



- 18,629 పేజీల నివేదిక అందచేసిన కోవింద్
- 190 రోజుల పాటు వివిధ వర్గాల నుంచి అభిప్రాయ సేకరణ
- రాష్ట్రపతిని కలిసి నేవదిక అందించిన రామ్‌నాథ్ కోవింద్

తరంగాలు-న్యూఢిల్లీ


జమిలి ఎన్నికలపై అధ్యయనం జరిపిన కోవింద్ కమిటీ తన నివేదికను రాష్ట్రపతి ద్ంరౌపది ముర్ముకు అందచేసింది. ఒకే దేశం.. ఒకే ఎన్నికలు పేరిట దేశంలో అన్నిరకాల ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలనే ప్రతిపాదనపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఏర్పాటైన ఉన్నతస్థాయి కమిటీ అధ్యయనం జరిపింది. ఈ నివేదికను గురువారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు సమర్పించింది. గురువారం ఉదయం కోవింద్ సహా కమిటీ సభ్యులు రాష్ట్రపతి భవన్‌కు వెళ్లారు. జమిలి ఎన్నికలపై 18,629 పేజీల నివేదికను ప్రథమ పౌరురాలికి అందజేశారు. దాదాపు 190 రోజుల పాటు ఈ అంశంపై కమిటీ అధ్యయనం జరిపింది. పలు రంగాల నిపుణులతో విస్తృత సమావేశాలు నిర్వహించింది. ప్రజల నుంచి కూడా సలహాలు, సూచనలు స్వీకరించింది. అనంతరం -మిగతా 2 లో

## తెలంగాణకు ప్రధాని మోదీ రాక

-నేడు మల్కాజిగిరిలో రోడ్ షో..
-మల్కాజిగిరి నుంచి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం

తరంగాలు-హైదరాబాద్,

హైదరాబాద్ వేదికగా ప్రధాని నరేంద్రమోదీ లోక్ సభ ఎన్నికలకు శంఖారావాన్ని పూరించనున్నారు. రేపో మాపో ఎన్నికల్ షెడ్యూల్ విడుదల కానుందన్న సంకేతాల నేపథ్యంలో.. మల్కాజ్ గిరిలో శుక్రవారం ప్రధాని నరేంద్రమోదీ రోడ్ షో నిర్వహించనున్నారు. మల్కాజ్ గిరి నియోజకవర్గం నుంచి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నారు. లోక్ సభ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించి.. మరోసారి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని భావిస్తోన్న బీజేపీ హైదరాబాద్ లో మల్కాజ్ గిరి స్థానంపై ప్రత్యేక దృష్టి పెట్టింది. సికింద్రాబాద్ సిట్టింగ్ స్థానం సహా మల్కాజ్ గిరి, చేవెళ్ల, హైదరాబాద్ స్థానాలపై ఫోకస్ పెట్టింది కమలదళం. వరుసగా జాతీయ నేతలు తెలంగాణకు క్యూ కడుతున్నారు. రెండ్రోజుల క్రితం -మిగతా 2 లో



## నేడు ప్రభుత్వ ఇఫ్తార్ విందు

- ఎల్‌బి స్టేడియంలో భారీగా ఏర్పాట్లు



తరంగాలు-హైదరాబాద్,

పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఈ నెల 15న తొలి శుక్రవారం నాడు నగరంలోని ఎల్బీ స్టేడియంలో ముస్లిం సోదరులకు రాష్ట్ర ప్రభుత్వం ఇఫ్తార్ విందు ఇవ్వనుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారు. నిర్వహణ ఏర్పాట్లను బుధవారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఇఫ్తార్ విందులో రాష్ట్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులంతా పాల్గొంటారని షబ్బీర్ అలీ తెలిపారు. ఆహ్వానితులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విస్తృత ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులకు ఆదేశించారు. స్టేడియంలో నమాజ్ చేయడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. ఇఫ్తార్‌లో పాల్గొనే ప్రతి ఒక్కరికీ భోజన సదుపాయాలు -మిగతా 5 లో

# పేదల భవిష్యత్‌పై చంద్రబాబు యుద్ధం

(మొదటి తరువాయి)

చంద్రబాబును, దత్తపుత్రుడిని చూడండి. వీరిద్దరి పేరు చెబితే అక్కచెల్లెమ్మలకు ఏం గుర్తుకొస్తుంది?. చంద్రబాబు పేరు చెబితే 14 సంవత్సరాలు, 3 సార్లు సీఎం అయిన వ్యక్తి పేరు చెబితే గుర్తొచ్చేది బాబు చేసిన వంచనలు గుర్తుకొస్తాయి. పొదుపు సంఘాల మహిళలకు చంద్రబాబు చేసిన దగా గుర్తుకొస్తుంది.? ఆయన చేసిన ఒక్కటంటే ఒక్క మంచీ గుర్తుకురాదు. ఒక్క స్కీము కూడా గుర్తుకురాని పరిస్థితి. దత్తపుత్రుడి పేరు చెబితే వివాహ వ్యవస్థను భ్రష్టు పట్టించే ఓ మోసగాడు గుర్తుకొస్తాడు. ఏదేండ్లకోకసారి కార్లు మార్చినట్లుగా భార్యలను మార్చే ఒక మ్యారేజీ స్టార్, ఓ వంచకుడు గుర్తుకొస్తాడు. ఒకరికి విశ్వసనీయత లేదు. మరొకరికి విలువలు లేవు. వీరు మూడు పార్టీలుగా కూటమిగా ఏర్పడి ఈరోజు మీ బిడ్డ మీదకు యుద్ధానికి వస్తున్నారు.. కాదు కాదు.. మూడు పార్టీలుగా కూటమిగా ఏర్పడి పేదవాడి భవిష్యత్ మీద యుద్ధానికి వస్తున్నారని హెచ్చరించారు. దేవుడి దయతో ఈరోజు మరో మంచి కార్యక్రమం ఇక్కడ బనగానపల్లె నుంచి చేస్తున్నాం. ఆర్థికంగా వెనుకబడిన ఓసీ అక్కచెల్లెమ్మలు, వారి కుటుంబాలకు కూడా మంచి చేస్తూ ఈరోజు మనందరి ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్సార్ ఈబీసీ నేస్తం అనే ఈ పథకంతో 45నుంచి 60 సంవత్సరాల వయసులో ఉన్న నా అక్కచెల్లెమ్మలందరికీ రెడ్డి, కమ్మ, ఆర్యవైశ్య, క్షత్రియ, వెలమ, బ్రాహ్మణ.. తదితర ఓసీల్లో ఉన్న అక్కచె÷-లలెమ్మలకు కూడా ఆర్థిక స్వావలంబన కలిగిస్తూ ఏటా రూ.15,000 చొప్పున వరుసగా చేయి పట్టుకుని నడిపిస్తూ మూడేళ్లపాటు సహాయం అందించే కార్యక్రమంమే ఈ వైఎస్సార్ ఈబీసీ నేస్తం అన్నారు. పేదరికానికి కులం ఉండదు. పేదవాడు ఎక్కడ ఉన్నా కూడా వారికి తోడుగా ఉండగలిగే మనసు ప్రభుత్వంలో ఉన్న పెద్దలకు ఉండాలి. ఆదుకునే గుణం ఉండాలి, తోడుగా నిలబడాలి అనే ఆరాటం ఉండాలి. వైఎస్సార్ ఈబీసీ నేస్తంగానీ, వైఎస్సార్ కాపు నేస్తంగానీ మేనిఫెస్టోలో పెట్టినవి కావు. అయినా వారికి త తోడుగా ఉండాలని, పేదరికం వల్ల వారు ఇబ్బంది పడే పరిస్థితి రాకూడదని వారి కోసం కూడా అడుగులు వేసిన ప్రభుత్వం మీ బిడ్డ ప్రభుత్వం. ఈరోజు వైఎస్సార్ ఈబీసీ నేస్తం ద్వారా 4,19,528 మంది నా అక్కచె÷-లలెమ్మలకు 629 కోట్లు వారి ఖాతాల్లోకి నేరుగా జమ చేయనున్నాం. ఈరోజు జమ చేస్తున్న ఈ సొమ్ముతో కలుపుకొంటే మూడు దఫాల్లో 4,95,269 మంది అక్కచె÷-లలెమ్మలకు మంచి జరిగిస్తూ రూ.1877 కోట్లు వైఎస్సార్ ఈబీసీ నేస్తం ద్వారా మంచి చేయగలిగాం అని అన్నారు. ఈబీసీ నేస్తం పథకంలో కొత్తగా ఆర్థిక సాయం అందుకుంటున్న అక్కచెల్లెమ్మలు 65618 మంది అయితే, 107824 మంది నా అక్కచెల్లెమ్మలు ఇదే ఈబీసీ నేస్తం రెండు సార్లు పొందారు. 3,21,827 మంది మొత్తంగా మూడు సార్లు వైఎస్సార్ ఈబీసీ నేస్తం ద్వారా లబ్ది అందుకున్నారు. వరుసగా ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా తోడుగా నిలుస్తూ చేయిపట్టుకుని నడిపించగలిగితే, ఈ డబ్బులతో వ్యాపారం



చేసుకునే పరిస్థితి ఉంటుంది. తమ కాళ్లపై తాము నిలబడే పరిస్థితి ఉంటుంది. వారి కుటుంబాలన్నీ బాగు పడే పరిస్థితి వస్తుంది.? ఈ వ్యాపారంతో నెలనెలా కనీసం 610 వేలు అదనంగా ఆదాయం వచ్చే పరిస్థితి వస్తుంది. వైఎస్సార్ చేయూత ద్వారా 4560 సంవత్సరాల వయసున్న నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీ అక్కచె÷-లలెమ్మలకు మంచి జరిగిస్తూ వైఎస్సార్ కాపు నేస్తం ద్వారా 4560 సంవత్సరాల వయసున్న కాపు అక్కచె÷-లలెమ్మలకు అండగా నిలబడటం, ఆర్థిక సాధికారతకు సహకారం అందిస్తున్నట్లుగానే వైఎస్సార్ ఈబీసీ నేస్తం ద్వారా ఓసీ కుటుంబాల అక్కచె÷-లలెమ్మలకు అండగా ఉంటున్నాం. మంచి జరిగిస్తూ ఒక చేయూత ద్వారానే నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీ అక్కచె÷-లలెమ్మలకు దాదాపుగా 33,14,000 మందికి మంచి జరిగిస్తూ అడుగులు పడ్డాయి. వైఎస్సార్ కాపు నేస్తం ద్వారా 4,64,000 మందికి మంచి జరిగిస్తూ అడుగులు పడ్డాయి. వైఎస్సార్ ఈబీసీ నేస్తం ద్వారా 4,95,000 మందికి మంచి జరిగించాం. మొత్తంగా 4560 సంవత్సరాల మధ్య వయసులో ఉన్న అక్కచె÷-లలెమ్మలు 44,74,000 మందికి మంచి జరిగిస్తూ ఈ 58 నెలల కాలంలో అడుగులు పడ్డాయి. అక్కచెల్లెమ్మలకు, అవ్వాతాతలకు ఇచ్చే పెన్షన్ గానీ, అమ్మ ఒడి, వైఎస్సార్ చేయూత, ఆసరా, సున్నా వడ్డీ, చేయూత, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం, ఇళ్ల పట్టాలపంపిణీ, అక్కచె÷-లలెమ్మల పేరిటే రిజిస్ట్రేషన్, ఇళ్లు కట్టించే కార్యక్రమం, విద్యా దీవెన, వసతి దీవెన.. ఇవన్నీ కూడా నా అక్కచె÷-లలెమ్మలు బాగుండాలి, కుటుంబాలు బాగుండాలని ఎక్కడా కూడా కులం చూడటం లేదు, వర్గం, మతం, ప్రాంతం, చివరకు ఏ పార్టీకి ఓటు వేశారనేది కూడా చూడటం లేదు? అర్హత ఉంటే చాలు.. ప్రతి అక్కచె÷-లలెమ్మకూ తోడుగా ఉంటూ ఎక్కడా లంచాలు, వివక్షకు చోటు లేకుండా నేరుగా అక్కచె÷-లలెమ్మలకు తోడుగా ఉంటూ అడుగులు వేస్తున్నాం. అవ్వాతాతలు, అక్కచె÷-లలెమ్మలు, రైతన్నలు, అందరి ఆత్మగౌరవాన్ని నిలబెడుతూ వారి ఇంటికే వచ్చి చిక్కటి చిరునవ్వులతో వాలంటీర్ ఇస్తూ అండగా నిలబడుతున్న పరిస్థితి.? గ్రామంలోనే సచివాలయం ఏర్పాటు చేసి ఆత్మగౌరవాన్ని కాపాడుతూ ఇంటి వద్దకే సేవలందిస్తున్న పరిస్థితి కేవలం ఈ 58 నెలల పాలనలోనే జరిగింది. సంక్షేమ పథకాల్లో సింహ భాగం నా అక్కచె÷-లలెమ్మల పేరుమీదే, వారి పేరు మీదే బ్యాంకు అకౌంటు తెరిచి అందులో నేరుగా జమ చేస్తూ వారి చేతికే అందిస్తున్న ప్రభుత్వం కూడా ఇంతకుముందు ఎప్పుడూ జరగని విధంగా జరిగిస్తున్నది కేవలం ఈ 58 నెలల కాలంలోనే.. అని అన్నారు. ఇలా ఈ 58 నెలల కాలంలోనే ఎప్పుడూ జరగని, చూడని విధంగా ఏకంగా రూ.2.70 లక్షల కోట్లు నేరుగా మీ బిడ్డ బటన్ నొక్కడం, నా అక్కచె÷-లలెమ్మల కుటుంబాల ఖాతాల్లోకి నేరుగా వెళ్లిపోవడం..? ఎప్పుడూ జరగని విధంగా అడుగులు పడిన పరిస్థితులు ఇప్పుడే కనిపిస్తున్నాయి. ఇందులో రూ.1.89 లక్షల కోట్లు నా అక్కచె÷-లలెమ్మలకే నేరుగా వారి ఖాతాల్లోకి వెళ్లిపోయిన పరిస్థితి ఉంది. మహిళా సాధికారత పరంగా ఎన్నికల మేనిఫెస్టో రిలీజ్ చేసి, అందులో ఏదైతే హామీలిచ్చామో ఆ హామీలన్నీ ఒక భగవద్గీత, బైబిల్, ఖురాన్ గా భావిస్తూ ఏకంగా 99 శాతం హామీలను అమలు చేసి ఈరోజు ఆ మేనిఫెస్టో తీసుకొని నేరుగా మీ ఇంటికి వచ్చి మన ప్రజా ప్రతినిధులు మీరే చూడండి. చెప్పిన ప్రతి ఒక్కటీ జగనన్న చేసి చూపించాడని, మీరే టిక్కు పెట్టండని ధైర్యంగా మీ ఇంటి గడప తొక్క గలిగిన పరిస్థితి ఒక్క వైఎస్సార్సీపీకి మాత్రమే ఉంది. ? మేనిఫెస్టో అంటే

ఎన్నికలప్పుడు ప్రజల్ని మోసం చేయడం, రంగురంగుల హామీలివ్వడం, వచ్చిన తర్వాత చెత్తబుట్టలో వేయడం అనే సంప్రదాయాన్ని మారుస్తూ ఒక బైబిల్, భగవద్గీత, ఖురాన్ గా భావించిన పరిస్థితి కేవలం మీ బిడ్డ ముఖ్యమంత్రి అయిన తర్వాతే జరిగిందని జగన్ అన్నారు. ఇదే ముగ్గురు ఇదే చంద్రబాబు, ఇదే పవన్ కల్యాణ్, ఇదే దత్తపుత్రుడు, ఇదే బీజేపీతోనే కలిసి 2014లో కూడా ఇప్పుడు చెబుతున్న మోసపూరిత వాగ్దానాలు ఇదే మాదిరిగేనే స్టేజీ మీద కూర్చొని ఎన్నికల మేనిఫెస్టో అంటూ ఈ మాదిరిగా ఇచ్చారు. చంద్రబాబు సంతకం పెట్టి మరీ ప్రతి ఇంటికీ పంపించాడు. ఇందులో ఈయన రాసిన మాటలు, వాగ్దానాలు.. రైతులకు రుణ మాఫీపై మొదటి సంతకం చేస్తానన్నాడు.రూ. 87,612 కోట్ల రుణాలు మాఫీ చేస్తానని ఎగనామం పెట్టాడు. పొదుపు సంఘాల రుణాలు 14205 కోట్లు మాఫీ చేస్తానని, అడ్డగోలుగా మోసం చేశాడు. మహిళా రక్షణకు ఉమెన్ ప్రొటెక్షన్ ఫోర్స్ కథ దేవుడెరుగు.. విజయవాడలో ఏకంగా కాల్ మనీ సెక్స్ రాకెట్ నడిపించారు. ఆడబిడ్డ పుట్టిన వెంటనే మహాలక్ష్మి పథకం కింద రూ.25 వేలు ఖాతాల్లోకి వేస్తానన్నారు. ఒక్కరికంటే ఒక్కరికైనా ఆడపిల్ల పుట్టినప్పుడు మీకుగానీ, మీకు తెలిసిన వారికిగానీ ఒక్కరికైనా రూ.25 వేలు బ్యాంకు అకౌంట్లోకి డిపాజిట్ చేశాడా అని అడుగుతున్నా. ఇంటికో ఉద్యోగం, ఉద్యోగం ఇవ్వకపోతే ప్రతి ఇంటికీ రూ.2 వేల నిరుద్యోగభృతి. 5 సంవత్సరాలకు రూ.1.25 లక్షలు. ఒక్కరికంటే ఒక్కరికైనా ఇచ్చాడా?. ఈ మాదిరిగా పాంప్లేట్లు చూపించాడు. రాష్ట్రాన్ని సింగపూర్ చేస్తానన్నాడు. ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్స్ లో ఏకంగా హైటెక్ సిటీలు కడతానన్నాడు. మేనిఫెస్టో అని తెచ్చాడు. పుట్టిన ప్రతి ఆడబిడ్డకు మహాలక్ష్మి పేరుతో రూ.25 వేలు బ్యాంకుల్లో డిపాజిట్ చేస్తామన్నారు.

# రాష్ట్రపతి ముర్ముకు చేరిన జమిలి వివరాలు

(మొదటి తరువాయి)

నివేదికను రూపొందించింది. లోక్‌సభ, శాసనసభ, స్థానిక సంస్థల ఎన్నికలు ఏకకాలంలో నిర్వహించాలంటే రాజ్యాంగంలో కనీసం ఐదు ఆర్టికల్స్‌ను సవరించాలని కమిటీ తమ నివేదికలో సూచించినట్లు తెలుస్తోంది. మూడుస్థాయిల ఎన్నికలకు ఉమ్మడిగా ఓటర్ల జాబితా ఉండాలని అందులో పేర్కొన్నట్లు సమాచారం. ఏకకాల ఎన్నికల నిర్వహణపై గత కొన్నేళ్లు గా బలంగా ప్రచారం చేస్తున్న మోదీ సర్కారు.. 2023 సెప్టెంబరులో దీనిపై కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ ఛైర్మన్‌గా మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను నియమించింది. కేంద్ర మంత్రి అమిత్‌షా, లోక్‌సభలో విపక్షనేత అధిర్ రంజన్ చౌదరి, గులాం నబీ ఆజాద్, 15వ ఆర్థిక సంఘం మాజీ ఛైర్మన్ ఎన్‌కే సింగ్, లోక్‌సభ మాజీ సెక్రెటరీ జనరల్ సుభాష్ కశ్యప్, సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వే, మాజీ చీఫ్ విజిలెన్స్ కమిషనర్ సంజయ్ కొఠారీలను కమిటీలో సభ్యులుగా చేర్చింది.ప్రత్యేక ఆహ్వానితుడిగా కేంద్రమంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్, కమిటీ సెక్రెటరీగా కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి నితిన్ చంద్రలకు బాధ్యతలు అప్పగించింది. 'ఒకే దేశం...ఒకే ఎన్నిక' అంశంపై లా కమిషన్ కూడా తమ నివేదికను దాదాపు సిద్ధం చేసినట్లు తెలిసింది. జమిలి ఎన్నికల కోసం రాజ్యాంగంలో ప్రత్యేకంగా ఒక అధ్యాయాన్ని చేర్చాలని లా కమిషన్ సూచించే అవకాశం ఉందని సమాచారం. 2029 నాటికి ఏకకాల ఎన్నికల నిర్వహణ వీలయ్యేలా చేసేందుకు అవసరమైన మార్గసూచీని లా కమిషన్ ప్రభుత్వానికి అందజేయవచ్చని తెలుస్తోంది.దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణ సాధ్యా సాధ్యాలపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఏర్పాటైన ఉన్నత స్థాయి కమిటీ అధ్యాయనం పూర్తయ్యింది. దేశంలో ఏకకాలంలో లోక్‌సభ, అసెంబ్లీ, మున్సిపాల్టీ, పంచాయతీ ఎన్నికల నిర్వహణకు గల సాధ్యాసాధ్యాల పరిశీలనకు మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీ ఏర్పాటైన విషయం తెలిసిందే. ఈ కమిటీ ఒకే దేశం-ఒకే ఎన్నిక నినాదంతో జమిలి ఎన్నికల నిర్వహణ మనదేశంలో ఎంతవరకు సాధ్యం, ఇతర అంశాలపై వివిధ వర్గాల నుంచి సమాచారం, అభిప్రాయాలు సేకరించింది

# సిఎఎను వెనక్కి తీసుకునే ప్రసక్తి లేదు

(మొదటి తరువాయి)

డిమాండ్లు కూడా వెల్లువెత్తున్నాయి. పలువురు ఈ చట్టానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసనలు తెలుపుతున్నారు. ఈ నేపథ్యంలో సీఏఏ అంశంపై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. సీఏఏను ఎప్పటికీ వెనక్కి తీసుకోబోమని హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. రాజ్యాంగం ప్రకారం ఏ దేశ ముస్లింలైనా భారతీయ పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అయితే, ఇప్పుడు తీసుకొచ్చిన చట్టం మాత్రం విభజన కారణంగా పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్ దేశాల్లో మతపరమైన హింసను ఎదుర్కొంటూ భారతదేశానికి రావాలని నిర్ణయించుకున్న ముస్లిమేతర మైనారిటీల కోసం ఉద్దేశించినదని షా వెల్లడించారు. ఇదే సందర్భంలో విపక్షాలపై అమిత్ షా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రతిపక్షాలకు ఏ పనీ లేదని అన్నారు. సర్జికల్ స్ట్రైక్స్‌, ఎయిర్ స్ట్రైక్స్‌ను కూడా స్వార్థ రాజకీయాల కోసం చేసినట్లు వారు విమర్శిస్తుం టారని వ్యాఖ్యానించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చర్యలు తీసుకోకూడదా..? అని షా ప్రశ్నించారు. ఆర్టికల్ 370 రద్దును కూడా రాజకీయ లబ్ది కోసం చేసినట్లు ప్రతిపక్షాలు పేర్కొన్నాయని అమిత్ షా మండిపడ్డారు. తాము అధికారంలోకి వస్తే చట్టాన్ని ఉపసంహరిస్తామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారని అన్నారు. వారు ఎన్నటికీ అధికారంలోకి రాలేరని, మోదీ సర్కారు తీసుకొచ్చిన ఈ చట్టాన్ని రద్దు చేయడం అసాధ్యమని షా పేర్కొన్నారు. భారత పౌరసత్వం కోసం అందరికీ తలుపులు తెరిచే ఉన్నాయని ఈ సందర్భంగా అమిత్ షా పేర్కొన్నారు. సీఏఏ రాజ్యాంగ విరుద్ధమని విపక్షాలు చేస్తున్న వాదనలో వాస్తవం లేదన్నారు. అది ఆర్టికల్ 14కు ఎలాంటి భంగం కలిగించదని వెల్లడించారు. ఈ చట్టంపై దేశవ్యాప్తంగా అవగాహన కల్పిస్తామని తెలిపారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకొన్నది. నాలుగేండ్ల కిందట ఆమోదం పొందిన వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టం-2019 (సీఏఏ)ను తాజాగా అమల్లోకి తీసుకొచ్చింది. ఈ మేరకు సోమవారం సాయంత్రం నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే అర్హులైన వారు భారత పౌరసత్వం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు వీలుగా ఓ పోర్టల్‌ను కూడా ప్రారంభించారు. వెబ్ పోర్టల్‌ను కేంద్ర హోంమంత్రిత్వ శాఖ మంగళవారం అందుబాటులోకి తెచ్చింది.

# భూదాన్ భూముల అక్రమాలపై ప్రభుత్వం కొరడా



తరంగాలు,హైదరాబాద్, భూదాన్ భూముల్లో అక్రమాలపై తెలంగాణ ప్రభుత్వం కొరడా ఝులిపించింది. భూదాన్ భూములు ఆక్రమించిన వారికి కాంగ్రెస్ సర్కార్ షాక్ ఇచ్చింది. మైహోమ్ సహా మరో నలుగురికి నోటీసులు జారీ చేసింది. ఆక్రమిత 150 ఎకరాల భూదాన్ భూములు ఖాళీ చేయాలంటూ.. భూదాన్ చట్టం సెక్షన్ 24 ప్రకారం షోకాజ్ నోటీసులు జారీ చేసింది ప్రభుత్వం. ఈ భూముల్లో పదేళ్లుగా మైహోమ్ సంస్థ భారీ నిర్మాణాలు చేపట్టింది. భూదాన్ భూముల్లో అక్రమ నిర్మాణాలు కూల్చివేతకు రంగం సిద్ధం చేసింది తెలంగాణ సర్కార్. హుజూర్ నగర్ మెళ్ల చెరువు గ్రామ పంచాయితీ పరిధిలో భూదాన్ భూమి ఆక్రమించుకుని సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మించారని ఆరోపణలు ఉన్నాయి. 113 ఎకరాలు మై హోమ్, 18 ఎకరాలు కీర్తి సిమెంట్స్, 21.5 ఎకరాలు కీర్తి సిమెంట్ ఎండి పేరుతో పాటు.. మరో ఇద్దరు రైతుల పేరుమీద 3 ఎకరాలు ఆక్రమణకు గురైందని నోటీసులు జారీ చేశారు. దీనిపై ఈనెల 16న హాజరు కావాల్సిందిగా ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. సర్వే నెంబర్ 1057లోని 160 ఎకరాల్లో.. 150 ఎకరాల భూదాన్ భూములు ఆక్రమణ గురైనట్లు ప్రభుత్వం గుర్తించింది.అక్రమంగా భూకబ్జా చేసి నిర్మించిన సిమెంట్ పరిశ్రమలకు రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ నోటీసులు పంపారు. భూదాన్ ఉద్యమంలో సేకరించిన భూములను అక్రమంగా కబ్జా చేసినట్లు గుర్తించారు. మై హోమ్ సిమెంట్ పరిశ్రమకు నోటీసులు జారీ చేశారు. అక్రమంగా ఆక్రమించిన 150 ఎకరాల భూదాన్ భూములను ఖాళీ చేయాలని షోకాజ్ నోటీసులు పంపారు. మైహోమ్ సహా మరో నలుగురికి రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ నోటీసులు జారీ చేశారు. గత పదేళ్లుగా మేళ్లచెరువు రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 1057లో 150 ఎకరాల భూదాన్ భూమి అక్రమణకు గురైనట్లు అధికారులు గుర్తించారు. ఇందులో ఉన్న 113 ఎకరాల భూదాన్ భూమిని మైహోమ్ సిమెంట్ ఫ్యాక్టరీ, కీర్తి సిమెంట్ ఫ్యాక్టరీ 18.20 ఎకరాలు, మరో ఇద్దరు రైతులు 3.19 ఎకరాల భూమిని కబ్జా చేశారు. ఈ నలుగురికీ భూదాన్ గ్రామ్ దాన్ చట్టం సెక్షన్ 24ఏ ద్వారా షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈ మేరకు వివరణ ఇవ్వాల్సిందిగా ఈ నెల 16న సీసీఎల్ఏ కార్యాలయంలో హాజరు కావాల్సిందిగా ఆదేశించారు.

# తెలంగాణకు ప్రధాని మోదీ రాక

(మొదటి తరువాయి)



హోంమంత్రి అమిత్ షా నగరంలో పర్యటించగా.. 10 రోజుల వ్యవధిలోనే ప్రధాని మోదీ రెండవసారి రాష్ట్రానికి వస్తుండటం గమనార్హం. నగర శివార్లలోని పటాన్ చెరులో జరిగిన బహిరంగ సభలో మోదీ ఇటీవలే పాల్గొన్న విషయం తెలిసిందే. లోక్ సభ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీజేపీ.. నగర ఓటర్లను ఆకట్టుకునేందుకు రోడ్ షో లు నిర్వహిస్తోంది. శుక్రవారం మల్కాజ్ గిరిలో సుమారు 5 కిలోమీటర్ల మేర రోడ్ షో నిర్వహించనుంది. ఈ రోడ్ షో లో ప్రధాని నరేంద్రమోదీ పదేళ్లలో జరిగిన పాలన, కేంద్రం ప్రవేశ పెట్టిన పథకాలు, సాధించిన విజయాలు, చేసిన అభివృద్ధి పనుల గురించి ప్రసంగించనున్నారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో హైదరాబాద్ లో పోలీసులు ఆంక్షలు విధించారు. మార్చి 15న మల్కాజ్ గిరిలో జరగనున్న సభలో ప్రధాని పాల్గొననున్నారు. మీర్జాల్ గూడ నుంచి మల్కాజ్ గిరి క్రాస్ రోడ్డు వరకూ 5 కిలోమీటర్ల మేర పారా గ్లైడర్లు, రిమోట్ కంట్రోల్ డ్రోన్లు, రిమోట్ కంట్రోల్ మైక్రో ఎయిర్ క్రాఫ్ట్ లను ఎగురవేసేందుకు అనుమతి లేదని రాచకొండ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి ఆదేశించారు. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై ఐపీసీ సెక్షన్ 188, 121, 121(ఏ), 287, 336, 337, 338 కింద చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

# ఏక్షణంలోనైనా ఎన్నికల షెడ్యూల్

తరంగాలు,న్యూఢిల్లీ, లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలకు సమయం ఆసన్నమైంది. భారత ఎన్నికల సంఘం ఒకటి రెండు రోజుల్లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికల నోటిఫికేషన్ వివరాలు ప్రకటించే అవకాశం ఉందంటూ జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. నేడో, రెపో షెడ్యూల్ ప్రకటించవచ్చని పేర్కొంటున్నాయి. ప్రకటన తేదీల్లో మార్పు ఏమైనా ఉన్నా ఈ వారంలో షెడ్యూల్

విడుదల కావడం ఖాయమంటూ రిపోర్టులు పేర్కొంటున్నాయి. కాగా లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్‌తో పాటు ఆంధ్రప్రదేశ్, పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కూడా వెలువడనుంది. జమ్ముకాశ్మీర్‌లో ఎన్నికల సన్నద్ధతపై ఎన్నికల సంఘం బృందం పరిశీలన అనంతరం నోటిఫికేషన్ వెలువడాల్సి ఉందని, అయితే ఎన్నికల సంఘం బుధవారం జమ్ముకాశ్మీర్‌లో పర్యటించడంతో ఇక నోటిఫికేషన్ వెలువడడమే తరువాయి అని జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. కాగా సెప్టెంబర్ 30, 2024లోగా జమ్మూ కాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించి, రాష్ట్ర హోదాను వీలైనంత త్వరగా పునరుద్ధరించాలంటూ సుప్రీంకోర్టు గతేడాది కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. ఈ నేపథ్యంలో అక్కడి పరిస్థితులను పరిశీలించేందుకు ఎన్నికల సంఘం బృందం బుధవారం అక్కడ పర్యటించింది. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. భద్రతా పరిస్థితిని సమీక్షించిన అనంతరం జమ్మూ కాశ్మీర్‌లో లోక్‌సభ ఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలా? లేక వేర్వేరుగా నిర్వహించాలా? అనే దానిపై ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంటుందని వెల్లడించారు


# పార్లమెంట్‌ను ఎలా ఆదేశించగలం: ఏపీ హైకోర్టు

(మొదటి తరువాయి)

**పిల్ వేసినంత సులువు కాదని** వ్యాఖ్యానించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ ఆర్ రఘునందన్ రావుతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది.ఏపీ విభజన చట్టంలో ఉన్న నిబంధనల ప్రకారం.. రెండు రాష్ట్రాల మధ్య ఇంకా అప్పులు, ఆస్తులు, కంపెనీలు, కార్పొరేషన్ల విభజన ప్రక్రియ పూర్తి కాలేదని.. హైదరాబాద్ ను మరో పదేళ్లు ఉమ్మడి రాజధానిగా ఉంచాలని కోరుతూ ఇబ్రహీంపట్నంకు చెందిన ప్రజాసంక్షేమ సేవా సంఘం కార్యదర్శి పొదిలి అనిల్ కుమార్ హైకోర్టులో వేసిన పిల్ బుధవారం విచారణకు వచ్చింది. పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. హైదరాబాద్ ను ఉమ్మడి రాజధానిగా ప్రకటించి.. ఈ ఏడాది జూన్ 2 నాటికి పదేళ్లు పూర్తవుతాయని, అప్పులు, ఆస్తుల విభజన పూర్తయ్యేవరకూ మరో పదేళ్లు హైదరాబాద్ ను ఉమ్మడి రాజధానిగా ఉంచాలన్నారు. ఇదంతా విన్న ధర్మాసనం ఈ వ్యవహారంపై చట్టం చేసేలా పార్లమెంట్ ను ఆదేశించలేమని పేర్కొంటూ.. పిటిషన్ ను కొట్టివేసింది.

# దేశాన్ని అన్ని రంగాల్లో అభివృది చేస్తాం

(మొదటి తరువాయి)



కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర కోశాధికారి సురేందర్‌నాథ్‌యాదవ్, వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు. ఎల్‌బీనగర్ నియోజకవర్గ బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షుడు సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో ఎల్‌బీనగర్‌లోని పార్టీ కార్యాలయంలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా హాజరైన ఈటల రాజేందర్ మాట్లాడుతూ డిజిటల్ విప్లవాన్ని ప్రతి సామాన్యుడికి అందుబాటులోకి తీసుకువచ్చిన ఘనత మోదీదేనన్నారు. మూడో సారి ఎన్‌డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేలా ప్రజలు తమ ఓటు హక్కుతో ఆశీర్వదించాలన్నారు. పార్టీ అసెంబ్లీ కన్వీనర్ కొత్త రవీందర్‌గౌడ్, క్లళెం రవీందర్‌రెడ్డి, వనిపల్లి శ్రీనివా?సరెడ్డి, గోలి మధుసూదన్‌రెడ్డి, కార్పొరేటర్లు కొప్పుల నర్సింహారెడ్డి, నర్సింహగుప్తా, ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి, పవన్‌కుమార్, నవజీనవ్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

- ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం
- విద్యార్థులలో వెల్లి విరిసిన ఆనందం





**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:**
వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆయా ఉపాధ్యాయ బాధ్యతలను నిర్వహించారు. పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా పాత్రను పోషించడంతో విద్యార్థుల్లో నూతన ఆనందం వెల్లి విరిసింది. హెచ్ఎంగా పూజారి రేణు శ్రీ, ఉపాధ్యాయులుగా సాయి ప్రీతి, కావ్య, శృతి, సాత్విక, అన్వేష్ , రాజ్ కుమార్, యుగంధర్, అభి, అనుపాల్, శివ, కొండేటి చిన్న లు చక్కని ప్రతిభ కనబర్చడంతో హెచ్ఎం సాదు రమేష్ బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు రమేష్ మాట్లాడుతూ విద్యార్థుల లో ఉన్న ప్రతిభను గుర్తించేందుకు పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుండే క్రమశిక్షణతో లక్ష్యాలను ఏర్పరచుకొని విద్యను అభ్యసించాలని సూచించారు. ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లి తండ్రులను ఉపాధ్యాయులను సంతోషపరచాలన్నారు. మనం విద్యను అభ్యసించిన పాఠశాలలను, పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను ఎప్పటికీ గౌరవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పసునూరి నరసయ్య, బ్యూలా బ్యాట్రిస్, రాజకుమారి, తిరుమల, అనిత, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే కు నివాళి అర్పించిన దంతాలపల్లి నాయకులు

**తరంగాలు /దంతాలపల్లి**
మాజీ ఎమ్మెల్యే నెమరుగోమ్ముల సుధాకర్ రావు భౌతిక కా యనికి దంతాలపల్లి మండలానికి చెందిన వివిధ పార్టీ నాయకులు నివాళులర్పించారు. వడ్డే కొత్త పల్లిలోని ఆయన నివాసానికి వెళ్లి మృతదేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఎమ్మెల్యేగా ఆయన చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మహబూబాద్ జడ్పీ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర రెడ్డి, ఉమా మల్లారెడ్డి, ధర్మారపు వేణు, తదితరులు పాల్గొన్నారు



# ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఉన్నాత స్థానాలకు ఎదగాలి




**తరంగాలు మిర్యలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డు నందు గల లి గౌట్ హైస్కూల్లో లో నిర్వహించిన అనుమాల్ డై సెలబ్రేషన్స్ లో ముఖ్య అతిథిగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -బిఎల్ఆర్ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ హౌసింగ్ బోర్డు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు, ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ కి నాకు చాలా గొప్ప అనుబంధం ఉంది... మా సేవా కార్యక్రమాలు ఈ గ్రౌండ్ నుంచే ప్రారంభం అయ్యాయి అన్నారు.. అలాగే ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలి వారి విజయాలు ఎంతోమంది ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఆదర్శం కావాలి అని అన్నారు.. ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు అల్ ది బెస్ట్ తెలియజేస్తూ .. వారికి లి బిఎల్ఆర్ బ్రదర్స్ ఎగ్జామ్ ప్యాడ్స్లి అందజేశారు ... ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు. .



# రైతులకు ఇచ్చిన హామీలను కేంద్రం అమలు చేయాలి

- రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా




**తరంగాలు /మిర్యాలగూడ ప్రతినిధి**
రైతులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిఐటియు రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు ఆలిండియా పిలుపుమేరకు గురువారం రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని అప్పట్లో రైతుల పెద్ద ఎత్తున ఆందోళన చేశారని గుర్తు చేశారు. దీనికి కేంద్ర ప్రభుత్వం తలోగ్గి కొత్త చట్టాలు రద్దు చేస్తామని లిఖిత పూర్వకంగా హామీ ఇచ్చారని అట్టి హామీని అమలు చేయాలన్నారు. రైతులకు కనీస మద్దతు ధర చట్టం చేయాలని, రుణమాఫీ వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని, రైతులకు పదివేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటి కరణ ఆపాలని, కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, 2013 చట్టాన్ని దేశవ్యాప్తంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘ%శీ% నాయకులు రాగిరెడ్డి మంగారెడ్డి, తిరుపతి రామ్మూర్తి, వినోద్ నాయక్, పాల్వాయి రామ్ రెడ్డి, గోవింద్ రెడ్డి, చౌగాని వెంకన్న, రామకృష్ణ, చుండూరు శ్రీను, బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

# తోగ్గూడెం గ్రామాన్ని సందర్శించిన ఎంపీఓ



**పినపాక/తరంగాలు**
పినపాక మండలం తోగ్గూడెం గ్రామాన్ని ఎంపీఓ వెంకటేశ్వరరావు ఈ రోజు ఉదయం సందర్శించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామంలోని నీటి వసతిని పరిశీలించారు. క్రిందిగుంపులోని ప్రతీ ఇంటికి తిరిగి నీళ్లు సక్రమంగా వస్తున్నాయో లేదో స్వయంగా పరిశీలించారు. నీళ్లు సక్రమంగా వస్తున్నప్పటికీ నీటిని నిలువ చేసుకోవడానికి సరైన వసతులు ఏర్పాటు చేసుకోలేక పోవడాన్ని గుర్తించారు. ప్రతీ ఒక్కరూ కూడా నీటిని నిలువ చేసుకోవడానికి ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రతీ ఇంటికి కూడా నీటిని అందించడమే లక్ష్యమని , వేసవిలో ఏ ఒక్క కుటుంబమూ కూడా నీటి సమస్యతో ఇబ్బంది పడకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసి చింతపంటి సత్యం, పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి, పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షునిగా మొండి కత్తి లింగన్న

**తరంగాలు /మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యలగూడ దగపడ్డ మాదిగ మాదిగ ఉపకులాల సామాజిక ఆర్థిక రాజకీయ ఆత్మ గౌరవ హక్కులపై సామాజిక ఉద్యమం చేసినట్టువంటి మొండి కత్తి లింగన్న రాష్ట్ర అధ్యక్షునిగా కావడం పలువురి హార్షినియం



# మానవజాతి చరిత్రను మలుపుతిప్పిన మహెూన్నత 'వ్యక్తి' కారల్ మార్క్స్




**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
మానవజాతి ఉనికిలోకి వచ్చిన నుండి సమాజం దోపిడీ అసమానతులకు కారణమైన ఈ వ్యవస్థను వర్గ పోరాటం ద్వారా మార్చాలని చెప్పిన మహెూన్నత వ్యక్తి కారల్ మార్క్స్ అని సిపిఎం జిల్లా కార్యదర్శి బోట్ల చక్రపాణి అన్నారు ఈరోజు కారల్ మార్క్స్ 141 వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ..... ప్రపంచవ్యాప్తంగా అనేకమంది తత్వవేత్తలు సమాజం గురించి అనేక రకాలుగా చెప్పారని కానీ దాన్ని మార్చడం కార్మికులకు యొక్క శ్రమను ఉత్పత్తిలో ఎలా దోపిడీ చేస్తున్నదో తెలియజేసి దోపిడీ రహిత, అసమానతలు లేని సమాజం కోసం వర్గ పోరాటాలు చేయాలని క్యాపిటల్ అనే గ్రంధాన్ని రాసి సమాజానికి అంకితం చేసి పోరాడితే పోయేది లేదు బానిస సంకెళ్లు తప్ప అని చెప్పిన మహెూన్నత వ్యక్తి కారల్ మార్క్స్ అని ఆయన కొనియాడారు పెట్టుబడుదారి సమాజం ఉన్నంతకాలం నిరుద్యోగం పేదరికం దారిద్రం,ఆకలి దోపిడీ ఉంటుందని చెప్పారు నేటికీ మార్క్స్ చెప్పినట్లే భారత దేశంలో పేదలు పేదలుగా పెట్టుబడుదారులు శతకోటీశ్వరులుగా ఎదిగారని ఆయన తెలిపారు అందరూ సమానత్వంగా బతకాలంటే పెట్టుబడి దారి వ్యవస్థను కార్మిక వర్గం కూల్చాలని దానికి బలమైన నిర్మాణాత్మకమైన కమ్యూనిస్టు పార్టీ ఉంటేనే సాధ్యమైద్దని చెప్పారు కారల్ మార్క్స్ స్పూర్తితో కార్మిక వర్గం సంఘటితమై పెట్టుబడుదారి వ్యవస్థను కూల్చి కార్మిక వర్గ రాజ్యాన్ని స్థాపించాడమే మార్క్స్ ఇచ్చే ఘనమైన నివాళ్ళని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సారంపల్లి వాసుదేవ రెడ్డి,టి.ఉప్పలయ్య,నాయకులు స్రవంతి,శ్వేత,సుకర్ణ,కావ్య,రమ, శ్రీకాంత్,రాంకీ తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ కాలనీ సమస్యలను పరిష్కరించిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి

**తరంగాలు మిర్యలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ 6 వ వార్డులో సమస్యలు తలెత్తడంతో వార్డు పరిస్థితుల పై ఉదయం ఆరు గంటల నుంచి పర్యటిస్తూ కాలనీ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ముఖ్యంగా మురికి కాలువలు,రోడ్లు చెత్త చెదారం తోడై దుర్వాసనతో నిండి విపరీతమైన దోమలతో జ్వరాలు అనేక ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నామని కాలనీ ప్రజలు తెలియజేయగానే వెంటనే స్పందించిన పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి . స్థానిక మున్సిపాలిటీ జవాన్ నాగరాజు కి వెంటనే కాలువలు శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ అప్లై చేయాలని సూచించారు . తాగునీరు మరియు నిత్యవసర బోరు నీరు కూడా సరిగా రావట్లేదు అని తెలుసుకొని నీళ్లు వదిలే అంజద్ ను పిలిచి మాట్లాడి తక్షణమే డమ్మీలు క్లియర్ చేసి నీళ్లు సక్రమంగా వదిలి వార్డ్ ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని తెలియజేశారు.బస్తీ దవఖాన దగ్గర ఉన్న పాత బోరింగును వెంటనే రిపేర్ చేయాలని మున్సిపాలిటీ వారిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో 6వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అంబటి వెంకట కృష్ణ, పాతన బోయిన వెంకటయ్య, నెర్మటి వెంకటరెడ్డి, మల్లిరెడ్డి ప్రతాపరెడ్డి ,వంగాల శ్రీనివాస్ రెడ్డి ,వందేద్దు లక్ష్మారెడ్డి ,బైరం బాలరాజు ,పళ్ళ శ్రీనివాస్, ధర్మానాయక్ ,గుమ్మడి వెల్లి అంజి ,కొమ్ముకోటి, పల్లె భాస్కర్, నాగు నాయక్ ,కోతి ఉపేందర్, తుపాకుల తుకారం , సత్యం ,సక్రు, భాషా, ప్రశాంత్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



తరంగాలు జాతీయ దిన పత్రిక RNI . TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper

# మహిళల అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలి

-మహిళా సాధికారతకు కృషి చేయాలి.
-ఉత్తమ ఎంటర్ప్రైజర్లకు ఘన సన్మానం
-మహిళలందరూ ప్లాస్టిక్ నివారణకు కృషి చేయాలి
-డిఆర్డిఏ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కౌసల్య దేవి






తరంగాలు ప్రతినిధి:
వర్ధన్నపేట:భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను మహిళలు సద్వినియోగం చేసుకొని అన్ని రంగాలలో అభివృద్ధి చెంది, సాధికారత సాధించాలని డిఆర్డిఏ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కౌసల్య దేవి అన్నారు. గురువారం డిఆర్డిఏ సమావేశం మందిరంలో రాణి రుద్రమదేవి జిల్లా సమైక్య ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల కార్యక్రమానికి డిఆర్డిఓ కౌసల్యదేవి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు సెర్ప్ సిబ్బంది సలహాలు సూచనలతో ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు ఏర్పాటు చేసుకొని జీవనోపాధిని పెంపొందించడం అభినందనీయమని కొనియాడారు. ప్రతి మహిళ ప్లాస్టిక్ నిర్మూలనకు కృషిచేసి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సంక్షేమ అభివృద్ధి కోసం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న రాయితీ రుణాలైన పిఎం ఎఫ్ఎంఈ, పిఎంఈజీపి, న్యూ ఎంటర్ప్రైజెస్ మొదలగు కార్యక్రమాలలో జిల్లాలోని అత్యధికంగా నిర్వహిస్తున్న వర్ధన్నపేట మండలం ఇల్లంద, గీసుకొండ మండలం గంగదేవిపల్లి గ్రామాల నుండి బెస్ట్ ఎంటర్ప్రెనర్లుగా మోడం కవిత, సరోజన లను ఘనంగా సత్కరించి ప్రశంస పత్రం అందజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా సమైక్య అధ్యక్షురాలు అరుంధతి, అడిషనల్ డి ఆర్ డి ఓ రేణుకా దేవి, డీపీఎంలు సరిత, భవాని, నీలవేణి, అనిత, ఆర్ఎం సైదిరెడ్డి, ఓఎంఎస్ అధ్యక్షురాలు అరుణ, ఏపీఎంలు సురేష్, ప్రేమ్ రాజ్ ,సుధాకర్, ధర్మేందర్, సీసీలు గడ్డి అశోక్, గోలి కొమురయ్య, మహిళా వివిధ మండల సమైక్య అధ్యక్ష కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# సమాజ అభివృద్ధికి పాటుపాడాలి

– పీవీ ప్రభాకర్ రావు



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి
హనుమకొండ జీవితంలో స్థిరపడ్డ తరువాత మనం సంపాదించిన మొత్తంలో కొంత మేర సామాజిక సేవకు ఖర్చు చేయాలని మాజీ ప్రధాని భారతరత్న పీవీ. నరసింహారావు తనయుడు, పీవీ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ పీవీ ప్రభాకర్ రావు పిలుపునిచ్చారు. బుధవారం రాత్రి భీమారం సాయిని వేడుకల మందిరంలో లయన్ పెండెం రమేశ్ బాబు అధ్యక్షతన కన్నుల పండువగా జరిగిన లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 రీజయన్ పెండం ప్రాంతీయ సమావేశం" లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమాజ అభివృద్ధికి స్వతహాగా పాటుపడే వారిని ప్రజలు గుండెల్లో హత్తుకునే విషయాలు మనం చూస్తున్నామని తెలిపారు. తమ తండ్రి స్వర్గీయ పీవీ నరసింహారావు ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో నిరుపేదలకు భూములు దక్కాలన్న ఆలోచనతో భూసంస్కరణల చట్టాన్ని తెచ్చి తనకున్న ఎనిమిది వందల ఎకరాల భూమిని ప్రభుత్వ పరం చేసి నాడు ప్రజల గుండెల్లో నిలిచాడని, దీనికి తోడు భారత ప్రధానిగా నూతన ఆర్థిక సంస్కరణలు ప్రవేశ పెట్టి భారత ఆర్థిక సంస్కరణల పితామహుడిగా పేరు గడించారని పేర్కొన్నారు. అవే సంస్కరణ ప్రభుత్వాలు కొనసాగించం ద్వారా మనదేశం ప్రపంచ దేశాలకు పోటీగా వృద్ధి చెందడం ద్వారా ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం ఇటీవల దేశ అత్యున్నతమైన పురస్కారం భారతరత్న అందించిన విషయాన్ని గుర్తు చేస్తూ ఇది కేవలం సేవాతత్పరత కోసం అందించిన బహుమతిగా అభివర్ణించారు. లయన్స్ క్లబ్ కార్యక్రమాలలో తాను మొదటి సారి పాల్గొంటున్నప్పటికి ఇందులో సుదీర్ఘ కాలం సేవలు చేస్తున్న నిష్ణాతులైన పూర్వ గవర్నర్లు, ప్రస్తుత గవర్నర్ వెంకటేశ్వర్ రావు, క్యాబినెట్ సభ్యులను కలువంతో పాటు సమీప బంధువులను కలిసే అవకాశం వచ్చిందని తెలిపారు. విశిష్ట అతిథి బలగం ఫేం మైమ్ కళాకారుడు మైమ్ మధు మాట్లాడుతూ తన జీవనయానం ఆటంకాలు లేకుండా ముందుకు సాగడానికి వరంగల్ జర్నలిస్టులు, చిన్ననాడు చదువు చెప్పిన గురువులతో పాటు ఎంతో మంది చేయూతనిచ్చారనితెలిపారు. వాసవీ, రోటరీ, లయన్స్ సామాజిక సంస్థలు ఎల్లప్పుడూ తన మైమ్ ప్రదర్శనలు ఏర్పాటు చేయడంతో ప్రజల దృష్టిని పొందానన్నారు. దీని ద్వారా ప్రపంచ దేశాలలో పర్యటించే ఆవకాశం కలిగిందని తెలిపారు. లయన్ పెండెం రమేశ్ బాబు నాయకత్వంలో జరిగిన కార్యక్రమంలో రెండు దశాబ్దాల క్రితం అవకాశం వచ్చిన సంగతి గుర్తుచేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ జిల్లా గవర్నర్ వెంకటేశ్వరరావు రావు తమ నాయకత్వంలో అవసరార్థులకు కావలసి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఈ నెల 31న జరిగే జిల్లా స్థాయి సమావేశం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పూర్వ గవర్నర్లు లయన్ డా. సుధాకర్ రెడ్డి, కన్న పరుశరాములు, గోపాల్ రెడ్డి, లక్ష్మినరసింహారావు, రాజిరెడ్డి ముచ్చ, లవకుమార్ రెడ్డి, పొట్ట పల్లి శ్రీనివాసరావు, విడిజిలు వెంకటరెడ్డి, చంద్రశేఖర్ ఆర్యా, సీనియర్ లయన్స్ సుధాకర్ రెడ్డి, నరసింహారావు, వనం గోపాల్, వెంకటరమణా రెడ్డి, మనోహర్ రావు, పీవీ మదన్ మోహన్, వామన్ రావు, టి.నరేందర్, వినోద్, రఘోత్తం రెడ్డి,శ్యాం సుందరాచార్యలు,గురుమూర్తి, మోత్కారి వెంకట్,మూల శ్రీనివాస్, సుదర్శన్ రెడ్డి,సయ్యద్ మొయిన్ తో పాటు అనేక మంది పాల్గొన్నారు. రీజన్ పరిధిలోని క్లబ్బులు తాము చేసి సేవా కార్యక్రమాలపై బ్యానర్ ప్రజెంటేషన్ నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో తాడూరి రేణుక బృంద చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. పెండెం రమేశ్ దంపతులను గజమాలతో వివిధ క్లబ్బుల ప్రతినిధులు సన్మానించారు. సీనియర్ లయన్ పెండెం వేణుమాధవ్ కార్యక్రమ సమన్వయకర్తగా వ్యవహరించారు.

# ఆదివాసీ గిరిజన సంప్రదాయాలు సాంస్కృతిక చిహ్నాలు

-: ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.
– అమరారం నాగులమ్మ జాతర కు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.
– సంప్రదాయ పద్ధతిలో ఘన స్వాగతం పలికిన పూజారులు.

పినపాక/తరంగాలు
ఆదివాసీల సాంస్కృతి సంప్రదాయాలు భిన్నమైనవని.. ఇవి సాంస్కృతిక చిహ్నాలుగా నేటికీ వెలుగొందుతున్నాయని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం అమరారం గ్రామంలో మూడు రోజులపాటు జరగనున్న నాగులమ్మ జాతరకు ముఖ్యఅతిథిగా హాజరై గిరిజన సంప్రదాయ రీతిలో ఘన స్వాగతం పలికారు. ఆలయ దేవర బాలలు విశేష పూజలు నిర్వహించి, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. దేశంలోనే భిన్నమైన సాంస్కృతి సంప్రదాయాలతో ఆదివాసీలు తమ జీవన విధానం కొనసాగుతుందని, వాటికి కొనసాగింపుగా , గిరిజన జాతరలు ఎంతో ఘనంగా నిర్వహించుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడిశాల రామనాథం, కాంగ్రెస్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, పేరం వెంకటేశ్వరరావు, పోనుగోటి చందర్ రావు, తోలేం అర్జున్, కొమరం లాలయ్య, యలం బుజ్జి బాబు, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, బుల్లిరెడ్డి (తిరుపతి రెడ్డి) వుడుముల లక్ష్మీరెడ్డి, మాజీ సర్పంచ్ లు తోలెం కళ్యాణి, గొగ్గల నాగేశ్వరరావు, ఈసం భవతి, బెక్కం నర్సింహారావు, బూర రవి, రాము, పాల్గొన్నారు.



# ప్రజల అభివృద్ధే లక్ష్యం..

-ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి...



తరంగాలు/హన్మకొండ జిల్లా ప్రతినిధి:
నగర ప్రజల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం హన్మకొండ 57 వ డివిజన్ లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. హన్మకొండ 57వ డివిజన్ లో గాంధీ నగర్ నుండి అశోక కాలనీ వరకు 7 లక్షల నిధులతో సిసి రోడ్డు అభివృద్ధి పనులను ప్రారంభించారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి కుంటుబడిందని అన్నారు. వారు కేవలం ప్రచార ఆర్భాటాలకె తప్ప అభివృద్ధి జరగలేదని, అభివృద్ధి అంటేనే కాంగ్రెస్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బంక సతీష్ యాదవ్, కార్పొరేటర్ నల్ల స్వరూప సుధాకర్ రెడ్డి , జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్ యాదవ్, సీనియర్ నాయకులు మండల సమ్మయ్య, కాలనీ వాసులు , తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే సుధాకర్ రావు మృతి బాధాకరం

-సుధాకర్ రావు భౌతిక దేహానికి నివాళులర్పించిన...
-స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి...




తరంగాలు ప్రతినిధి/ వరంగల్:
వరంగల్ జిల్లా పూర్వ చెన్నూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నెమరుగొమ్ముల సుధాకర్ రావు అనారోగ్యంతో మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. వారి తండ్రి నెమరుగొమ్ముల యతిరాజారావు బాటలో ప్రజాసేవకు అంకితమై, నియోజకవర్గ ప్రజలకు ఆప్తునిగా ఉన్న సుధాకర్ రావు అనారోగ్యంతో మరణించడం అత్యంత బాధాకరమని అన్నారు. స్వగ్రామమైన పెద్దవంగర మండలం వడ్డే కొత్తపల్లి గ్రామంలో సుధాకర్ రావు పార్థివ దేహానికి శ్రద్ధాంజలి ఘటించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్నీ ప్రార్థించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వీరి సతీమణి వినయరాణి, కార్యకర్తలు,గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

# పుట్ పాత్ ఆక్రమణలు తొలగించండి

-పుట్ పాత్ ఆక్రమణలతో ప్రమాదాల పాలవుతున్న పాదచారులు
-మున్సిపాలిటీ కమిషనర్ ను కోరిన సామాజిక కార్యకర్త కర్నె రవి




పినపాక/తరంగాలు
మణుగూరు మున్సిపాలిటీ ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న ఫుట్ పాత్ లను ఆక్రమించి, వ్యాపారాలు నిర్వహిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని మున్సిపాలిటీ కమీషనర్ ను, మణుగూరు సామాజిక కార్యకర్త కర్నె రవి కోరారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ.. పాదచార్లు నడవడానికి ఇబ్బందులు పడుతున్నారని, ఫుట్ పాత్ ఆక్రమణలతో వేలాది మంది ప్రజలు రోడ్లపైనే నడుస్తూ ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. మణుగూరు మున్సిపాలిటీ కార్యాలయం వారు ఫుట్ పాత్ కి కూడా షాప్ యాజమానుల పన్నులు కడుతున్నారు. అని షాప్ యాజమానుల చెప్పారు. అధికారులు ప్రజల క్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, సత్వరమే ఆక్రమణలు తొలగించాలని విజ్ఞప్తి చేసారు.



# విద్యుత్ ఉద్యోగులకు డి ఎ విడుదల చేయాలనీ ధర్నా

పినపాక/ తరంగాలు



మణుగూరు లోని బి టి పి ఎస్ లో ఎస్ పి ఇ యు -1535 ఆధ్వర్యంలో గురువారం విద్యుత్ ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న డి ఎ (కరువు భత్యం ) ను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా జరిగింది. 1/7/2023 వ సంవత్సరం నుండి పెండింగ్ లో ఉన్న డి ఎ ను విడుదల చేయాలని ప్ల-కార్డు పట్టుకొని పలువురు ఉద్యోగులు ఈ నిరసన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్బంగా యూనియన్ బి టి పి ఎస్ రీజినల్ ప్రెసిడెంట్ వి. ప్రసాద్ మాట్లాడుతు గతం లో ఎన్నడు లేని విధంగా తొమ్మిది నెలలుగా డి ఎ మంజూరు చేయకుండ యాజమాన్యం నిర్లక్ష్యం గా వ్యవరిస్తుందని ఆరోపించారు. రాష్ట్ర కమిటీ సభ్యులు సిద్దుల హుస్సేన్ ప్రసంగిస్తు యాజమాన్యం స్పందించి డి ఎ ను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ. వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ డి. రఫీ, నాయకులు టి. గోపి,ఎం.శ్రీనివాస్,జి.రవికుమార్,వీరబాబు, చిన రాజు, గఫార్ మహిళా నాయకురాళ్లు కృష్ణవేణి,రమాదేవి,లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# బొల్లికుంట హై స్కూల్ లో విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత

తరంగాలు /హన్మకొండ ప్రతినిధి



ఖిలావరంగల్ మండలంలోని 17 వ డివిజన్ బొల్లికుంట గ్రామంలోని హైస్కూల్ లో గల పదవ తరగతి,ఎనమిది,తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యర్థులకు అదే గ్రామానికి చెందిన కాకతీయ యూనివర్సిటీ లో వ్యాయమ అధ్యాపకునిగా పనిచేస్తున్న సొల్తి కిరణ్ గౌడ్ పరీక్ష సామగ్రి అందచేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ ఎంపీటీసీ సోల్తి.వరలక్ష్మి రాజగౌడ్,సోల్తి.కిశోర్ గౌడ్,17 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పసునూరి వేణుగోపాల్,జిల్లా నాయకులు వలుగుల రాజు,డివిజన్ యూత్ అధ్యక్షులు సిరికొండ సంపత్,కాంగ్రెస్ నాయకులు దొంతి రాఘవరెడ్డి,కందుల శ్రీకాంత్,స్కూల్ చైర్మన్ గట్టికొప్పుల కేదారి,స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఆనంద్ బాబు,స్టాప్,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు పాఠశాల నిర్వహణ బాధ్యతలు

-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

తరంగాలు //భద్రాద్రి కొత్తగూడెం//







ప్రతి ప్రభుత్వ పాఠశాలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటు జూన్ 10 లోపు పాఠశాలలో కనీస సదుపాయాల కల్పన పూర్తి చేయాలి యూడిఐఎస్ఈ 2023 డేటా ప్రకారం చేపట్టాల్సిన పనులకు పరిపాలన అనుమతులు వెంటనే మంజూరు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఎస్‌లి రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాల నిర్వహణ బాధ్యతలను ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అప్పగించిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతలను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి ప్రభుత్వ పాఠశాలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను సత్వరమే ఏర్పాటు చేయాలని సి.ఎస్ కలెక్టర్లను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల స్కూలు యూని ఫామ్ కుట్టే బాధ్యతను స్వశక్తి మహిళా సంఘాలకు కేటాయించా మని, జిల్లాలో ఉన్న విద్యార్థుల సంఖ్య ఆధారంగా స్కూల్ యూనిఫాంలో కుట్టే సామర్థ్యం గల మహిళా సంఘాలను గుర్తించి వారికి వెంటనే ఆర్డర్ అందించాలని సి ఎస్. కలెక్టర్లకు సూచించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీటి సౌకర్యం, తరగతి గదుల మైనర్, మేజర్ మరమ్మత్తులు, నిరుపయోగంగా ఉన్న టాయిలెట్లను ఉపయోగంలోకి తీసుకు రావడం, బాలికల కోసం అదనపు టాయిలెట్ల నిర్మాణం, తరగతి గదికి విద్యుత్ సౌకర్యం కల్పన వంటి మౌలిక వసతులు అమ్మ పాఠశాల కమిటీల ద్వారా జూన్ 10 వరకు కల్పించాలని సిఎస్ తెలిపారు. యూడిఐఎస్ఈ 2023 డేటా ప్రకారం ప్రతి ప్రభుత్వ పాఠశాలలో చేపట్టాల్సిన పనులను గుర్తించి కలెక్టర్లు వెంటనే పరిపాలన అనుమతులు మంజూరు చేసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అప్పగించాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల వద్ద 25 వేల రూపాయల వరకు ఎమర్జెన్సీ నిధులు వినియోగించవచ్చని, పాఠశాలలో చేపట్టిన పనులకు లక్ష రూపాయల వరకు ఎంపీడీవో పరిశీలించి బిల్లులు చెల్లిస్తారని, లక్షకు పైగా పనులకు ఎం బుక్ లను పరిశీలించి జిల్లా కలెక్టర్ చెలింపులు చేస్తారని, అవసరమైన నిధులు కలెక్టర్ వద్ద అందుబాటులో ఉంచుతామని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా మాట్లాడుతూ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఏర్పాటుకు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం చర్యలు తీసుకుంటామని, పాఠశాలల్లో చేపట్టాల్సిన కనీస సదుపాయాల పనులకు వెంటనే పరిపాలన అనుమతులు జారీ చేస్తామని , అమ్మ పాఠశాల కమిటీలు, ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేస్తూ పనులు క్షేత్రస్థాయిలో వెంటనే ప్రారంభిస్తామని అన్నారు. పాఠశాల విద్యార్థులకు స్కూల్ యూనిఫాం అందించడం కోసం ఇప్పటికే కొలతలు తీసుకున్నామని, శ్వసక్తి మహిళా సంఘాలకు పాఠశాల యూనిఫారం కుట్టే బాధ్యత అప్పగిస్తామని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో చర్చించి పలు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, గురుకులం పాఠశాలలో చదివే విద్యార్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన మేర టైలరింగ్ లో ప్రావీణ్యం గల మహిళా సంఘాలను గుర్తించి వెంటనే ఆర్డర్ ప్లేస్ చేయాలని, సకాలంలో విద్యార్థులకు ఏక రూప దుస్తులు అందే విధంగా అవసరమైన సహకారం మహిళా సంఘాలకు అందించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి వారం ఏకరూప దుస్తుల కుట్టు పురోగతిని పరిశీలించాలని, ప్రతి విద్యార్థి సైజులను పక్కాగా తెలుసుకొని దానికి అనుగుణంగా ఏక రూప దుస్తులు కుట్టే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం కల్పించవద్దని కలెక్టర్ అన్నారు. పాఠశాలలో నిరుపయోగంగా ఉన్న టాయిలెట్ల పునరుద్ధరణ, బాలికలకు అదనపు టాయిలెట్ల నిర్మాణం, త్రాగునీటి సౌకర్యం కల్పించడం, విద్యుత్ వంటి పనులకు ప్రాధాన్యత కల్పిస్తూ వెంటనే ప్రతిపాదనలు తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ వెంకటేశ్వర చారి , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి విద్యాచందన , సి.పి.ఓ. శ్రీనివాసరావు , మైనింగ్ అధికారి జై సింగ్, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి అనసూర్య , జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి సంజీవరావు, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి ఇందిరా , సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# ప్రబలుతున్న మెదడు వాపు వ్యాధి

-మెదడు వాపు వ్యాధి పట్ల అప్రమత్తగా ఉండాలి
-హెర్పిస్ సింప్లెక్స్ వైరస్ తో మెదడువాప్ సోకుంది
-మెదడువాపుతో ప్రమాదకర స్థితిలో ఉన్న బాలుడికి ప్రాణదానం చేసిన యశోద హాస్పిటల్
-యశోదా ఆసుపత్రి వైద్య బృందం సాధిస్తున్న సేవలో ఇదొరకం వైద్యం

తరంగాలు /హన్మకొండ ప్రతినిధి



ప్రబలుతున్న మెదడు వాపు వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తగా ఉండాలని యశోదా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ కే. శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ హెచ్చరించారు. గురువారం హనుమకొండ బాలసముద్రం ప్రెస్ క్లబ్ లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్.శ్రీనివాస్ రెడ్డి,శ్రీనివాస్ మాట్లాడుతూ... మెదడు వాపు వ్యాధి మళ్లీ ప్రబలుతోందని, మెదడుకు ఇన్ ఫెక్షన్ సోకడం ద్వారా వాయడం ఈ వ్యాధిలో ప్రధానమైన అంశం అన్నారు. హెర్పిస్ సింప్లెక్స్ వైరస్ ద్వారా ఈ వ్యాధి సంక్రమిస్తుందని,తద్వారా వైరస్ సోకిన ప్రాంతమంతా బాగా వాస్తుందన్నారు.కొన్ని సందర్భాల్లో ఈ వాపు వెన్నెముకకు కూడా పాకవచ్చని అన్నారు.వైద్య పరిభాషలో మెనింజో ఎన్ సెఫిలిటిస్ అని పిలిచే ఈ జబ్బును సామాన్య భాషలో మెదడువాపు చెప్పవచ్చని అన్నారు.తలనొప్పి, మెడ కొయ్యబారడం లేదా మెడనొప్పి, జ్వరం,నిస్త్రాణ, ముక్కుకారడం,వాంతులు కావడం, కండరాల బలహీనత, మాట్లాడడానికి ఇబ్బంది,కాంతిని సహించలేకపోవడం,సరిగా ఆలోచించలేకపోవడం, మాట్లాడలేకపోవడం,విచిత్రంగా ప్రవర్తించడం లాంటివి మెదడువాపు వ్యాధి సోకిన వారికి సాధారణంగా కనిపించే లక్షణాలుగా ఉంటాయని, వారిని గుర్తించాలని అన్నారు. ప్రమాదకరమైన స్థితిలో ఉన్న మెదడువాపు వ్యాధి రోగికి సరైన సమయంలో సరైన చికిత్స అందించకపోతే ప్రాణాలు పోయే ప్రమాదం చాలా ఎక్కువగా ఉన్నాయని వైద్యులు తెలిపారు. ఈ వ్యాధి ఎప్పుడైనా, ఎక్కడైనా,ఏ వయసు వారికైనా రావొచ్చున్నారు.జ్వరం,తలనొప్పి, నిరంతరాయంగా ముక్కు కారడం, తుమ్ములు లక్షణాలతో ఉన్న ఓ యువకుడిని హైదరాబాద్,మలక్ పేట యశోద ఆసుపత్రికి తీసుకొచ్చారు.బయట మరో ఆసుపత్రిలో చికిత్స చేసిన తర్వాత కూడా పరిస్థితిలో మార్పు లేకపోవడంతో ఈ యువకుడిని అతని బంధువులు యశోద ఆసుపత్రికి తీసుకురాగా,ఆ యువకుడికి శ్వాస తీసుకోవడం కూడా ఇబ్బందిగా ఉండడంతో ముందుగా అతనికి ఆక్సిజన్ అందించడం జరిగింది. అప్పటివరకూ జరిగిన చికిత్సను, వైద్య పరీక్షల రిపోర్టులను పరిశీలించిన యశోద వైద్య బృందం అతనికి ఉన్న సమస్యను వైరల్ మెనింజ్ సిఫలిటిస్ గా గుర్తించి దానికి తగిన చికిత్సను అందించడం జరిగింది.ఈ కేసులో రోగికి క్యాల్సిఫైడ్ గ్రాన్యులోమా ఉండడం దాని చుట్టూ వాచి ఉండడం మరో క్లిష్టతరమైన అంశం. బ్రెయిన్ ఇమేజింగ్ ద్వారా యశోద వైద్య బృందం ఈ సమస్యను సకాలంలో గుర్తించగలగడం వల్ల మెదడు వాపుతో పాటుగా ఈ సమస్యకు కూడా సమాంతరంగా చికిత్స చెయ్యడం జరిగింది. యాంటీపెలిప్టిక్స్ ఇవ్వడంతో రోగికి తుమ్ములు ఆగాయని తెలిపారు.ఈ విధంగా సకాలంలో సరైన చికిత్సను అందించడంవల్ల రోగి మెల్లగా కోలుకుని స్పృహలోకి వచ్చాడని, సరైన స్థితిలో రోగిని ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ చెయ్యడం జరిగిందని,డిశ్చార్జ్ అయిన తర్వాత కొంత కాలానికి వైద్య పరీక్షలు చేసినప్పుడు తన ఆరోగ్యం నిలకడగా ఉందన్న విషయాన్ని వైద్యులు గుర్తించారు.ఆసుపత్రి నుండి సరైన చికిత్స పొంది ఇంటికి వెళ్లిన తర్వాత అతనికి పైన పేర్కొన్న సమస్యలేవీ రాలేదు. నిపుణులైన యశోద ఆసుపత్రి వైద్య బృందం సాధిస్తున్న అద్భుతమైన విజయాలకు,యశోద ఆసుపత్రి అందిస్తున్న అంతర్జాతీయ స్థాయి అత్యాధునికమైన వైద్య సేవలకు ఈ కేసు కూడా మరో చక్కటి ఉదాహరణ. హైదరాబాద్ మలక పేట యశోద ఆసుపత్రిలో మాత్రమే కాకుండా యశోద అసుపత్రి అన్ని శాఖల్లోనూ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని,నిపుణులైన యశోద వైద్య బృందం ద్వారా అత్యంత క్లిష్టతరమైన జబ్బులు,వ్యాధులకు కూడా చికిత్స జరుగుతోందని డైరెక్టర్ గోరుకంటి పవన్,యూనిట్ హెడ్ కె.శ్రీనివాసరెడ్డి,చిదుర శ్రీనివాస్ తెలిపారు.

# వైరా ఎమ్మెల్యే సతీమణి ని మర్యాద పూర్వకంగా కలిసిన పేరుపల్లి గ్రామ మహిళలు.



తరంగాలు //వైరా టౌన్ //

వైరా ఎమ్మెల్యే రామదాసు నాయక్ సతీమణి నీ కలిసి గ్రామ లోని పలు సమస్య లను మరియు తండాలో ని ఇందిరమ్మ ఇళ్ళ గురుంచి నాయ్యం చేయాలని వారికి తెలిపిన పెరుపల్లి గ్రామ మహిళలు. వారు తప్పకుండ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తాని వారికీ తెలిపినారు. బానోత్ శైలజ కేలోత్ సాల్లి బానోత్ అమ్మ అజ్మీర పద్మ అజ్మీర కమ్లి బానోత్ అంకి బానోత్ అరుణ బానోతులక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రభుత్వ ఇఫ్తార్ విందు

(మొదటి తరువాయి)

అందుబాటులో ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తాగునీరు, మొబైల్ మరుగుదొడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, సీఎం కార్యదర్శి షానవాజ్ ఖాసీం, ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్, సమాచార పౌరసంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ హనుమంతరావు, నగర అదనపు పోలీసు కమిషనర్ విక్రమ్‌సింగ్ మాన్ తదితరులు పాల్గొన్నారు.



# వైరా నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు ముఖ్యమైన విజ్ఞప్తి

-నియోజకవర్గ ఎమ్మెల్యే రాందాస్ నాయక్

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో

ఖమ్మం జిల్లా వైరా : గృహ జ్యోతి పథకంలో తెల్ల రేషన్ కార్డు ఉండి 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగం చేసి ఉండి జీరో బిల్ రాని వారంతా అధైర్య పడవద్దనీ వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే రాందాస్ నాయక్ స్పష్టం చేశారు.జీరో బిల్ రాని వాళ్లంతా తెల్ల రేషన్ కార్డు జిరాక్స్, ప్రజా పాలన రసీదు, ఆధార్ కార్డ్, కరెంట్ బిల్ లను తీసుకొని డివిజన్ ల పరిధిలో గల కరెంటు ఆఫీస్ కార్యాలయాల్లో ఆన్లైన్ చేయించుకొని (జీరో బిల్) నమోదు చేయించుకోవాలని అన్నారు.ఉప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్క సహకారంతో వైరా నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి 200 యూనిట్లు విద్యుత్ ఉచితంగా మన ప్రభుత్వం అందిస్తుందనీ ఏ ఒక్కరు కూడా ఆందోళన చెందవద్దనివైరా నియోజకవర్గ శాసన సభ్యులు స్పష్టం చేశారు.



తరంగాలు Tharangalu Daily News Paper

# మహిళా సాధికారతే లక్ష్యం

**-మహిళలు ఆర్థిక,రాజకీయ,సామాజికంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి...**

**-పలు రంగాల్లో రాణిస్తున్న మహిళలకు అవార్డు తో పాటు రూ.1లక్ష చెక్కును అందించిన రాష్ట్ర మంత్రి సీతక్క....**







తరంగాలు ప్రతినిధి/హైదరాబాద్ : మహిళా సాధికారతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి సీతక్క అన్నారు.గురువారం హైదరాబాద్ రవీంద్ర భారతిలో మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకిటి కరుణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలను శాలువా తో సత్కరించి అవార్డు తో పాటు పారితోషికం అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ మహిళలు సామాజిక ఆర్థిక సాంస్కృతిక రంగం లో రాణించాలని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు, మహిళా పారిశ్రామికవేత్తల కోసం ప్రత్యేక నిధితో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు, మహిళల రక్షణ కోసం మహిళా పోలీసులను గ్రామాలు, పట్టణాలకు విస్తరించడం, డ్వాక్రా గ్రూపులకు శాశ్వత బిల్డింగ్‌తో పాటు వారికి వడ్డీ లేని రుణాలు అందించడం, మహిళా కమిషన్‌ను బలోపేతం చేసి మహిళలకు రక్షణ కల్పించడం వంటి కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టనున్నారని తెలిపారు. అనంతరం అంగన్వాడీ టీచర్లకు మంత్రి సీతక్క చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# టమాట ధరలతో రైతుల విలవిల

## దిగుమతులతో తగ్గుతన్న ధరలు

తరంగాలుడ-రంగారెడ్డి,: టమాటా ధరలు అమాంతం పడిపోవడంతో పంటపండించిన రైతులు నేలచూపులు చూస్తున్నారు. ఏటా వేసవి సీజన్‌లో ధరలు మండిపోగా ఇప్పుడు మాత్రం గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. పంట దిగుబడులుపెరగడంతో ధరలు అమాంతంగా పడిపోయాయి. రిటైల్ ధరలు కిలోకి 10 నుంచి 20 మధ్యన అమ్మాల్సి వస్తోంది. నెల రోజుల క్రితం వరకు కిలో రూ.30 రూ.50 వరకు ధర పలికిన టమాట తమ దిగుబడి చేతికి పంట వచ్చే సరికి రూ. ధరలు పెద్దగా పలకడం లేదు. దీంతో పెట్టుబడి, కూలీ,రవాణా చార్జీలు కూడా గిట్టుబాటుకాని దుర్భర పరిస్థితులు నెలకొన్నాయి. సాగుచేసిన రైతులకు పడిపోయిన ధరలు అప్పులే మిగులుస్తున్నాయి. . రోజురోజుకు పడిపోతున్న ధరలను చూసి రైతన్నలు దిగాలు పడుతున్నారు. పండించిన పంట గిట్టుబాటు లేక పెట్టుబడి అప్పులు తీర్చేదెలా.. అన్న అయోమయ పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. హైదరాబాద్ నగర శివారు జిల్లాలో సంప్రదాయ పంటలతో పాటు కూరగాయల సాగుకు రైతులు ఎక్కువగా మొగ్గుచూపుతున్నారు. జిల్లాలో ఉద్యానవన, కూరగాయల సాగు కలిపి వేలాది ఎకరాల్లో సాగు చేస్తున్నారు. ప్రతి ఎకరానికి రూ. 40 నుంచి 50వేల వరకు పెట్టుబడులు పెట్టారు. ఈ టమాటను స్థానిక అవసరాలకు ఆయా పట్టణాలతో పాటు హైదరాబాద్ నగరంలోని బోయిన్‌పల్లి ఇతర కూరగాయ హోల్‌సేల్ మార్కెట్‌కు తరలించి విక్రయిస్తుంటారు. రాష్ట్రంలో ఏపీ, కర్ణాటక రాష్ట్రాల నుంచి టమాటా దిగుమతి పెరగడం రైతుల పాలిట శాపంగా మారింది. స్థానికంగా టమాట సాగు చేసినప్పుడు, ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి అయితే ధరలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. స్థానికంగా పంటల సాగు తక్కువగా ఉన్నప్పుడు హోల్‌సేల్‌గా దాదాపు కిలో రూ.50 ధర పలికేది. అయితే ప్రస్తుతం స్థానికంగా రైతులు టమాట సాగు ఎక్కువ చేయగా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక నుంచి దిగుమతులు పెరుగుతున్నాయి. దీంతో ధరలపై ప్రభావం చూపి నేలచూపులు చూస్తున్నాయి. కూరగాయల సాగును ప్రోత్సహిస్తామని చెబుతున్న ప్రభుత్వం గతంలో సబ్సిడీ విత్తనాలు, ఇతర సదుపాయాలకు కోత పెట్టింది. కనీసం స్థానిక కూరగాయల రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ఇతర రాష్ట్రాలనుంచి దిగుమతులపై ఆంక్షలు పెట్టి ఆదుకోవాలని కోరుతున్నారు.



# ఫోర్ లైన్ హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి




తరంగాలు /నడికూడ: పరకాల నుండి ఎర్రగట్టు గుట్ట రోడ్ కంఠాత్మకూర్ వాగుపై రూ.10 కోట్లతో ఫోర్ లైన్ హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి గురువారం పరకాల ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ హనుమకొండ పరకాల రెండు జాతీయ రహదారులు కలుపుతూ వెళ్ళే రోడ్ కంఠాత్మకూర్ వద్ద గల వాగు వల్ల వర్షా కాలంలో రవాణ వ్యవస్థ దెబ్బతిని ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని గత10సంవత్సరాల క్రితం నుండి ఈ ప్రాంత ప్రజలు ఆందోళన చేసిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని గత సంవత్సరం 7కోట్లతో డబుల్ లైన్ బ్రిడ్జి నిర్మాణానికి అప్పటి ఎం ఎల్ ఏ శంకుస్థాపన చేసి పనులు ప్రారంభం కూడా చేయలేదని అన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే పరకాల ప్రాంత అభివృద్ధిని కోసం కంఠాత్మకూర్ వాగుపై రాబోయే 50 సంవత్సరాల భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని వాగుపై ఫోర్ లైన్ హైలెవల్ బ్రిడ్జి అవసరమని గుర్తించి అధికారులతో చర్చించి అందుకు అవసరమయ్యే నిధులు రూ.10 కోట్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు సంబంధిత శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి మంజూరి కోరుతూ విజ్ఞప్తి చేయడం జరిగినదని వెంటనే వారు మంజూరి ఇచ్చారని ఎమ్మెల్యే అన్నారు. త్వరలో పనులు ప్రారంభించాలని అధికారును ఆదేశించామని ఆయన అన్నారు. ఇక్కడ బ్రిడ్జి లేక అనేకమంది ప్రమాదాలకు గురైనారని మా చిరకాల కోరిక నెరవేరనున్నదని ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో ఫోర్ లైన్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు తీసుకుని వచ్చి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం పట్ల కంఠాత్మకూర్ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి నడికుడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ నడికుడ మండలం జడ్పిటిసి కోడెపాక సుమలత రాయపర్తి ఎంపీటీసీ పర్నేం మల్లారెడ్డి కంటాత్మకూర్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు బైరపాక భద్రయ్య కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కేన్సర్ రోగుల సేవలకు సీఎం రేవంత్ చేయూత

**-బసవ తారకం కేన్సర్ ఆస్పత్రి లీజు గడువు పెంపు**

**-సీఎం కు కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ నామ, బాలకృష్ణ**





తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం తెలుగు ప్రజల ఆరాధ్య దైవం స్వర్గీయ నందమూరి తారకరామారావు స్థాపించిన బసవతారకం కేన్సర్ ఆసుపత్రి 24 సంవత్సరాలు గా రోగులకు విశిష్ట అందిస్తున్న సందర్భంగా గురువారం ఖమ్మం ఎంపీ హాస్పిటల్ బోర్డు సభ్యుడు నామ నాగేశ్వరరావు సినీ యాక్టర్ హాస్పిటల్ చైర్మన్ బాలకృష్ణ సందర్శించారు. ఇతర బోర్డు సభ్యులు వైద్య సిబ్బంది సహాయ సహకారాలతో దేశంలోనే అత్యున్నత కేన్సర్ హాస్పిటల్ లో ఒకటిగా పేరొందింది. గత ఇరవై నాలుగు ఏళ్లుగా కేన్సర్ రోగులకు వైద్య సేవలు అందిస్తున్న హైదరాబాద్ నగరంలోని బసవతారకం ఇండో అమెరికన్ కేన్సర్ ఆస్పత్రి, రీసెర్చి ఇనిస్టిట్యూట్ భూమి లీజు గడువును మరో 30 సంవత్సరాల పాటు పెంచుతూ సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ లోక్ సభ పక్ష నేత, సమాజ సేవకుడు, మానవతావాది , పేదల పక్షపాతి, కేన్సర్ ఆసుపత్రి ట్రస్టు బోర్డు డైరెక్టర్ నామ నాగేశ్వరరావు గురువారం సీఎం రేవంత్ రెడ్డిని అతని నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

**కేన్సర్ రోగుల సేవల్లో 24 ఏళ్ళు**

కేన్సర్ రోగుల సేవల్లో 24 ఏళ్ల ప్రస్థానం.కేన్సర్ రోగులకు సేవలందిస్తున్న బసవతారకం ఇండో అమెరికన్ కేన్సర్ ఆస్పత్రి, రీసెర్చి ఇనిస్టిట్యూట్ కు లీజు గడువు పెంపు పట్ల నామ నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. 24 ఏళ్లుగా కేన్సర్ రోగులకు బసవతారకం ఇండో అమెరికన్ కేన్సర్ ఆస్పత్రి అందిస్తున్న సేవలు, రీసెర్చి ఇనిస్టిట్యూట్ లో కేన్సరు పై సాగుతున్న పరిశోధనల గురించి నామ నాగేశ్వరరావు సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు. బసవతారకం హాస్పిటల్ సేవలను అభినందించిన సిఎం రేవంత్ రెడ్డి నామ సేవలను కొనియాడారు. ఆసుపత్రి ట్రస్టు ఛైర్మన్, సినీనటుడు నందమూరి బాలకృష్ణ ,బోర్డు డైరెక్టర్ల తరుపున సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు.

**ఎన్టీఆర్ కోసం నామ ఆరాటం**

స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహాన్ని ఖమ్మం పట్టణంతోపాటు పార్లమెంటులో పెట్టించిన ఘనత మన ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావుదే. పార్లమెంటులో నామ చేసిన పోరాటంతోనే కేంద్రప్రభుత్వం పార్లమెంట్ ఆవరణలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసింది. దీంతోపాటు తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని స్థానం సంపాదించుకున్న ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలని ఖమ్మం ఎంపీ, లోక్ సభ పక్ష నాయకుడు నామ నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. దీనికోసం రాజీలేని పోరాటం సాగించారు.

**అభివృద్ధితోపాటు స్వచ్ఛంద సేవలే నామ ఆశయం**

ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గంతోపాటు తెలంగాణ అభివృద్ధే ధ్యేయంగా ఎంపీగా, లోక్ సభ పక్ష నేతగా సమర్థంగా పనిచేస్తూనే పేదల కోసం నామ నాగేశ్వరరావు పలు కార్యక్రమాలు చేపడుతున్నారు. ఒక వైపు బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి ట్రస్టు డైరెక్టరుగా రోగులకు సేవలు అందిస్తూనే మరో వైపు తన సొంత నిధులతో తన తండ్రి నామ ముత్తయ్య ట్రస్టును ఏర్పాటు చేసి కోట్లాది రూపాయలను వివిధ రకాల సంక్షేమ పనులకు విరాళంగా అందిస్తున్నారు.

**విద్యార్థుల చదువుకు ఆర్థికసాయం**

వేలాదిమంది పేద విద్యార్థుల చదువుల కోసం నామ ఆర్థిక సాయం అందిస్తున్నారు. విద్యార్థి దశలో చదువుకునేందుకు తాను పడిన కష్టాలు ఎవరూ పడకూడదని నామ నాగేశ్వరరావు పేద విద్యార్థుల చదువుకు చేయూత అందిస్తూ పేదల హృదయాల్లో సుస్థిర స్థానం ఏర్పరచుకున్నారు. ఎన్నెన్నో స్వచ్ఛంద సేవలు చేస్తున్న నామ నాగేశ్వరరావును మనమందరం ఆశీర్వదిద్దాం.

**కుమారుడి పెళ్లికి రావాలని సీఎం రేవంత్ కు నామ ఆహ్వానం**

ఈ నెల 15వ తేదీన బాపట్లలో జరగనున్న తన కుమారుడు నామ భవ్య తేజ-శేష మన్నో జ్యోతి వివాహ మహోత్సవానికి కుటుంబ సమేతంగా హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి కుమారుడి వివాహ పత్రికను అందజేసి, ఆహ్వానించారు. నామ వెంట ఆయన సోదరుడు నామ రామారావు, కుమారుడు భవ్య తేజ పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను ప్రభుత్వ అధికారులు అంకితభావంతో పనిచేయాలి

**-పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**



తరంగాలు /పరకాల: గురువారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పరకాల నియోజకవర్గ పరిధిలోని ఎమ్మార్వో, ఎంపీడీవో, ఎం పి ఓ, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వచ్చే వేసవి దృష్ట్యా గ్రామాలలో నీటి ఎద్దడిని నివారణకు చేపట్టాల్సిన చర్యలు ప్రజల ఇబ్బందుల పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అధికారులతో సమీక్షించారు. గ్రామాల వారిగా అభివృద్ధి పనులు జరిగిన తీరు గ్రామంలో పెండింగ్లో ఉన్న పనుల వివరాలను ప్రజా సమస్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరము ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలపరిష్కారంలో ప్రభుత్వ అధికారులు అంకిత భావంతో పనిచేయాలని నిర్లక్ష్యం వహించవద్దని వచ్చే వేసవి దృష్ట్యా గ్రామాలలో ప్రజలు త్రాగునీటి సమస్యను ఎదుర్కోకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలని ఇప్పటికే అందుకు అవసరమైన నిధులు ఇప్పటికే 2కోట్ల 14లక్షల 80వేల రూపాయలు మంజూరి తీసుకురావడం అట్టి పనులు త్వరగా పూర్తిచేసి ప్రజల ఇబ్బందులను తీర్చాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. తాను బలంగా నమ్మేది అధికారులను మాత్రమే నని ఎగ్జిక్యూటివ్ మరియు లెజిస్లేటివ్ వ్యవస్థ సక్రమంగా పని చేసినప్పుడే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని అన్నారు. గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్లు ప్రతిరోజు గ్రామాల్లో ఉండి ప్రజల ఇబ్బందులు తెలుసుకొని పరిష్కారం దిశగా ప్రయత్నించాలని నిర్లక్ష్యం చేస్తే తాను ఉపేక్షించేది లేదని అవసరమైతే శాఖా పరమైన చర్యలు తప్పవని ఎమ్మెల్యే వారిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పరకాల మండల ఎంపీపీ తక్కలపల్లి స్వర్ణలత ప్రభుత్వ అధికారులు కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్లేట్స్, గ్లాసులు, పంపిణీ చేసిన నడికుడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు

తరంగాలు /నడికూడ: నడికుడ మండలంలోని సర్వపురం గ్రామంలో భోగి శ్రీలత శ్రీనివాస్ వివాహ దినోత్సవ సందర్భంగా నడికుడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ మరియు ప్రధాన కార్యదర్శి మలహలరావు ఆధ్వర్యంలో నడికుడ మండల స్థాయి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్లేట్స్ గ్లాసులు మరియు ఫ్రూట్స్ డొనేట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుర్ల రాజేందర్, భోగి చెన్నయ్య,దండు సాంబయ్య మరియు భోగి సుమన్ పాఠశాల హెడ్మాస్టర్ హనుమంతరావు టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.



# డికె శివకుమార్‌తో మల్లారెడ్డి భేటీ

**-కొడుకుతో కలసి ప్రత్యేకంగా చర్చలు**
**-కాంగ్రెస్‌లో చేరుతారన్న ప్రచారం జోరు**
**-నేడు ప్రియాంకతో భేటీ అయ్యే చాన్స్**




తరంగాలు-బెంగళూరు,: లోక్ సభ ఎన్నికల వేళ బీఆర్ఎస్ పార్టీకి షాకుల మీద షాకులు తగులుతున్నాయి. ఒక్కొరి వెంట ఒకరు కారు దిగుతూ అధికార పార్టీ హస్తంతో దోస్తీ కడుతున్నారు. ఇప్పటికే పలువురు సిట్టింగ్ ఎంపీలతో పాటు మాజీలుగా మారిన పలువురు కీలక నేతలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. తాజాగా మాజీ మంత్రి, ప్రస్తుత మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మల్లారెడ్డి కాంగ్రెస్ నేత డీకే శివకుమార్ తో కలిసిన ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. కర్నాటక కాంగ్రెస్ నేత డికె శివ కుమార్‌తో మల్లారెడ్డి, భద్రారెడ్డి భేటీ ఆసక్తిగా మారింది. బెంగళూరులో డికెను మల్లారెడ్డి, ఆయన కుమారుడు భద్రారెడ్డి కలిశారు. ఇటీవల ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని మల్లారెడ్డి కలిసిన విషయం తెలిసిందే. కొన్ని రోజులుగా మల్లారెడ్డి పార్టీ మారుతారన్న ప్రచారం జరుగుతోంది. మల్లారెడ్డి కాంగ్రెస్‌లో చేరితే మల్కాజ్‌గిరి పార్లమెంట్ టికెట్ తన కుమారుడికి ఇవ్వాల్సిందిగా కోరుతున్నట్టు సమాచారం. బిఆర్ఎస్ నుంచి పోటీ చేసేందుకు మల్లారెడ్డి కుమారుడికి ఆ పార్టీ అధినేత కెసిఆర్ ఆఫర్ ఇచ్చినట్టు సమాచారం. ఐనా తండ్రీ కుమారులు కాంగ్రెస్ అగ్రనేత డికె శివ కుమార్‌ను కలవడం రాజకీయంగా కలకలం సృష్టిస్తోంది. దీంతో పార్టీకి ఎంతో నమ్మిన బంటుగా ఉండే మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత మల్లారెడ్డి త్వరలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నట్లు స్పష్టం అయ్యింది. ఇప్పటికే కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ని మల్లారెడ్డి, మరో నేత మర్రి రాజశేఖర్ రెడ్డి గురువారం కలిసినట్లు తెలుస్తోంది. బెంగళూరులోని ఓ హోటల్లో డీకే శివకుమార్‌తో మంతనాలు జరిపారు. కాంగ్రెస్‌లో చేరేందుకు ఇరువురు దాదాపు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో మల్లారెడ్డి కుటుంబ సభ్యులు శుక్రవారం ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ అపాయింట్మెంట్ కోరారు. దీన్ని బట్టి అతి త్వరలోనే మల్లారెడ్డి కాంగ్రెస్‌లో చేరడం ఖాయంగా కనిపిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తరువాత బీఆర్ఎస్ నేతలు వరుసగా కాంగ్రెస్, బీజేపీలోకి జంప్ అవుతున్నారు. దీంతో రానున్న లోక్ సభ ఎన్నికలనాటికి బీఆర్ఎస్ మనుగడే ప్రశ్నార్థకంగా మారుతోంది.

# నేటినుంచి టిజి అమలు

**-మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి**

తరంగాలు-హనుమకొండ,: టీజీ పదంలో తెలంగాణ ఆత్మగౌరవం ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తెలంగాణ రవాణా సంస్థలో ఇక టిఎస్ బదులు టిజి అని రానుందన్నారు. హనుమకొండ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియా తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యమ సమయంలో వాహనాల నెంబర్ ప్లేట్ పై ఏపీ బదులుగా టీజీ గా మార్చుకున్నాం. జూన్ 2 రాష్ట్రం విడిపోయే సమయంలో టీజీ అని గెజిట్ ఇస్తే గత ప్రభుత్వం టీఎస్ గా మార్చిందన్నారు పొన్నం. శుక్రవారం నుంచి ప్రతి బండి టీజీ అని రిజిస్ట్రేషన్ అవుతుందని అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. మరోవైపు ప్రమాదాలు జరగకుండా హెవీ వెహికల్స్ డ్రైవర్లకు మరోసారి ఫిట్ నెస్ టెస్టులు చేస్తామన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. ఆర్టీసీ పరిరక్షణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు పొన్నం. ఎలాంటి భారం లేకుండా ఆర్టీసీ నడుస్తోందన్నారు. టీఎస్ ఆర్టీసిని బలోపేతం చేసి..త్వరలో ఉద్యోగ నియామకాలు చేపడతున్నామన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్.

# సామరస్యమే సమాజానికి రక్షణ కవచం

**-పోలీస్ కమిషనర్ సునీల్ దత్**





తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం : సామరస్యమే సమాజానికి రక్షణ కవచం లాంటిదని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. రంజాన్ పర్వదిన పండుగ సందర్భంగా ఈరోజు పోలీస్ కమిషనర్ ముస్లిం మత పెద్దలతో సమావేశం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ...మత సామరస్యానికి ప్రతీకగా ఖమ్మం పోలీస్ కమిషనరేట్ వుందని పెర్కొన్నారు, అన్ని మతల కులాల వారు సోదర భావంతో మెలగడం మంచి సంప్రదాయమన్నారు, మన భారత దేశం బిన్నత్వంలో ఏకత్వన్ని చాటుత ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోందని, అదే స్పూర్తితో పరస్పరం మతాలను గౌరవించుకుంటూ శాంతియుత వాతావరణంలో ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకోవాలని సూచించారు. మత సామరస్యం గురించి ప్రతి ఒక్కరు పాటుపడాలని సూచించారు, శాంతి భద్రతలు అదుపులో వుంటెనే అబివృద్ధి జరుగుతుందని గ్రహించాలని అన్నారు. ముస్లిం సోదరీ సోదరులకు పవిత్రమైన మాసం రంజాన్ మాసం అని, ప్రార్థనలు చేసే నమాజ్ సమయంలో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఏ సమస్య వచ్చిన స్పష్టంగా మత పెద్దలు తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు. రంజాన్ మాసంలో చిన్న నుంచి పెద్దల వరకు దైవ నామస్మరణలో ఉంటారని, నెల రోజుల పాటు జరిగే ఈ పవిత్ర మాసాన్ని దృష్టిలో ఉంచుకుని రంజాన్ మాసంలో ముస్లిం మత పెద్దలతో మరియు పోలీసు కలిసి ఒక పీస్ కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. రంజాన్ మాసంలో సాయంత్రం రోజా విడిచే సమయానికి ఎక్కడ కూడా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ట్రాఫిక్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఇప్పటికే పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేసినట్లు తెలిపారు. సోషల్ మీడియాలో మత ఘర్షణల ప్రేరేపిత వార్త ఏదైనా వస్తే నమ్మవద్దని తెలిపారు, వెంటనే పోలీసువారికి తెలుపాలని సూచించారు, పట్టణలలో గ్రామంలో ఏ చిన్న సంఘటన జరిగిన పోలీసులకు సమాచారం అందజేయాలని సూచించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా అన్ని మతాల పండుగలను, ఇతర మతాల వారు గౌరవించి ప్రతి పండుగను సోదరభావంతో జరుపుకోవడం అనవాయితీగా వస్తుందన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డిసిపి లా%డ%ఆర్డర్ జి. ప్రసాదరావు. ఎస్ బి ఏసీపి. ప్రసన్నకుమార్, ముస్లిం మత పెద్దలు మహమ్మద్ అజిజ్ జామ మస్జీద్, ఎస్ డి షబ్బీర్ కుబా మస్జీద్ లో, ఎస్ డి మహబూబ్ అలీ అస్తబల్ మస్జీద్, హాఫిజ్ మన్నన్ హాలీమా ఖాటూన్, ఎస్ డి ఇస్మాయిల్ మోమినాన్ తదితరులు పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర సరిహద్దు పోలీసు అధికారుల సమన్వయ సమావేశం

-సమావేశంలో పాల్గొన్న ఖమ్మం రూరల్, వైరా, కల్లూరు, ఖమ్మం స్పెషల్ బ్రాంచ్ ఏసీపీలు






తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం : రానున్న పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ముందస్తు ప్రణాళిక సమావేశంలో రాష్ట్ర సరిహద్దు జిల్లాల పోలీస్ అధికారులు, నిఘా వర్గాలు సమావేశమయ్యారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలు సజావుగా సాగేందుకు ఇరు రాష్ట్రాల పోలీసులు సమిష్టి కృషితో ముందుకు వెళ్లేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలంగాణ,ఆంధ్రరాష్ట్ర సరిహద్దు జిల్లాల పోలీస్ అధికారులు తెలిపారు. రాష్ట్ర సరిహద్దు పోలీసుల మధ్య భద్రతా ఏర్పాట్లపై మైలవరం ఏసీపీ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మైలవరం ఏసీపీ యస్. మురళీ మోహన్, నందిగామ ఏసీపీ డా.బి. కిరణ్ కుమార్, ఏస్బీ ఏసీపీ పార్ధసారధి (కృష్ణ జిల్లా), ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి, కల్లూరు ఏసీపీ రఘు, వైరా ఏసీపీ రహెమాన్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ ప్రసన్న కుమార్, సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు. తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర సరిహద్దు జిల్లాలుగా ఉన్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు ఇరు రాష్ట్రాల సమన్వయంగా పని చేసి, సరిహద్దుల వద్ద పటిష్టమైన భద్రత చర్యలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. జిల్లాలోని సరిహద్దు ప్రాంతాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మద్యం,నగదు. నియంత్రణ పై చేపట్టాల్సిన చర్యలపై పోలీసు అధికారులు చర్చించారు. ప్రధానంగా అంతరాష్ట్ర, అంతర్ జిల్లా పోలీస్ ప్రవేశ, నిష్క్రమణ మార్గాలలో 24/7 చెక్ పోస్టులను ఏర్పాటు చేసి పకడ్బందీగా తనిఖీలు చేపట్టేలా అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచించారు. సరిహద్దులో పటిష్ట నిఘా పెట్టడంతో పాటు మద్యం, నగదు సరఫరాపై నియంత్రణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను నియంత్రణకు ఇరు రాష్ట్రల పోలీసులు పరస్పరం సమాచార మార్పిడితో కట్టడి చేయాలని అధికారులు నిర్ణయించారు. ఎన్నికల నియమావళి పరిరక్షణే ధ్యేయంగా సరిహద్దు పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. నాన్ బెయిలబుల్ వారెంట్ విషయంలో ఇరు జిల్లాల, రాష్ట్రాల అధికారులు సహకరించుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. పాత దొంగలు, నేరస్తుల సంచారం కట్టడి, ఇంటలిజెన్స్ సమాచారం పంచుకోవడం తదితర అంశాలపై చర్చించినట్లు తెలిపారు. గతంలో అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలని, వారిని నియంత్రించడానికి ప్రణాళిక రూపొందించాలన్నారు. సరిహద్దులో హైవే పెట్రోలింగ్, మొబైల్ పెట్రోలింగ్ పెంచాలని, పోలీస్ అధికారులు వాట్సప్ గ్రూప్‌లను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందించాలన్నారు. ఇరు రాష్ట్రాల పోలీసులు పరస్పర సహాయ సహకారాలు అందించుకుంటూ ఎన్నికలు సజావుగా సాగేలా చర్యలు చేపట్టాలని కోరారు. జిల్లా సరహద్దుల్లో ఉన్న సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేయాలన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా చెక్ పోస్టులను సంబంధిత అధికారులు ఏర్పాటు చేసుకొని నిరంతరాయంగా తనిఖీలు చేపట్టాలని సూచించారు.


# వచ్చే ఆగస్టు 15 నాటికి వైరాకు గోదావరి నీళ్లు వచ్చేలా చర్యలు తీసుకోవాలని



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం : వచ్చే ఆగస్టు 15 నాటికి గోదావరి జలాలు వైరా రిజర్వాయర్ కి అందించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం సీతారామ ఎత్తిపోతల పథకంలో 18 డిస్ట్రిబ్యూటరీ, మెయిన్ కెనాల్ కి.మీ. 100.525 వద్ద సర్ ప్లస్ రెగ్యులేటరీ నిర్మాణ పనులకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లతో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, నాలుగు నెలల్లో 1.20 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. భద్రాద్రి రాముని సన్నిధిలో సీఎం చేసిన వాగ్దానం నెరవేరిందన్నారు. వచ్చే స్వాతంత్ర్య దినోత్సవం నాటికి సీతారామ ప్రాజెక్టు లింకు కెనాల్ ద్వారా గోదావరి నీళ్లు వైరా రిజర్వాయర్ లోకి వస్తాయని అన్నారు. డిప్యూటీ సీఎం, నీటిపారుదల శాఖ మంత్రి, రెవిన్యూ శాఖ మంత్రులు హెలికాప్టర్లో హైదరాబాద్ వెళ్లనుండటంతో చీకటి పడుతున్నందున సభలో ప్రసంగించే సమయం లేకపోవడంతో వారు శంకుస్థాపన చేయగానే బయలు దేరి హైదరాబాదు వెళ్లారు. లింక్ కెనాల్ పూర్తి అయ్యేందుకు కొంత సమయం పట్టే అవకాశం ఉన్నప్పటికీ , తిమ్మరావుపేట ప్రాంతం నుంచి వైరా రిజర్వాయర్ లోకి వచ్చే నిమ్మ వాగులోకి సీతారామ లింకు కెనాల్ నుంచి నీరు విడుదల చేయాలని మంత్రి సూచించారు. ఈ లింకు కెనాల్ వల్ల మధిర నియోజకవర్గానికి అత్యధికంగా మేలు జరుగుతుందని ఆయన అన్నారు. తిమ్మారావుపేట సమీపంలో నాగార్జునసాగర్ ఎడమ కాలువలోకి గోదావరి జలాలను అనుసంధానం చేయడం ద్వారా ఆ నీరు కల్లూరు దాటిన తర్వాత మధిర బ్రాంచ్ కెనాల్ ద్వారా మధిర ప్రాంతంలోని అత్యధిక ఆయకట్టుకు సాగునీరు అందుతుందని ఆయన పేర్కొన్నారు. ఇదే కాల్వ సీతారామ ప్రాజెక్టు నుంచి లింక్ కాలువ పాలేరు వరకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని, నాగార్జునసాగర్ నిండిన , నిండకపోయినా , ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆయకట్టు పూర్తిగా దాదాపు పది లక్షల ఎకరాలు పుష్కలంగా పంటలు పండుతాయని మంత్రి పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలను అందించడం తన జీవిత లక్ష్యం అని ఆయన తెలిపారు. జూన్ నాటికి రిజర్వాయర్ లోకి నీళ్లు వచ్చే పనులు పూర్తి చేయాలన్నారు. నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు స్థానిక ఎమ్మెల్యే తో సమన్వయం చేసుకుంటూ జూన్ 15 నాటికే పనులు పూర్తి చేయాలని మంత్రి తెలిపారు. వైరా లింక్ కెనాల్ కు సంబంధించి అన్ని రకాల అనుమతులు వచ్చాయని, నిధుల మంజూరి కూడా జరిగిపోయిందని, ఇక పనులు ప్రారంభించి, అనుకున్న సమయానికి పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి దయానంద్, ఇరిగేషన్ సిఇ శ్రీనివాస రెడ్డి, వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేగా పోటీకే పవన్ మొగ్గు

**-పిఠాపురం నుంచి పోటీ చేయనున్న జనసేనాని**



తరంగాలు-మంగళగిరి,: జనసేన అధినేత పవన్ కల్యాణ్ పోటీ చేసే స్థానంపై ఉత్కంఠ వీడింది. కాకినాడ జిల్లా పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్నట్టు పవన్ స్వయంగా వెల్లడించారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆవిర్భావ దినోత్సవ సభలో ఈమేరకు ప్రకటన చేశారు. తనకు ఎమ్మెల్యేగా పోటీ చేయాలని ఉందని, ప్రస్తుతానికి ఎంపీగా పోటీ చేసే ఆలోచన లేదని స్పష్టం చేశారు. తెదేపా, భాజపాతో పొత్తులో భాగంగా జనసేనకు 21 అసెంబ్లీ, రెండు లోక్‌సభ స్థానాలు కేటాయించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఆరు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన ఆయన బుధవారం రాత్రి మరో 9 మందికి పచ్చజెండా ఊపినట్లు తెలిసింది. వారితో మాట్లాడి ఎన్నికల ప్రచారం చేసుకునేందుకు అనుమతి ఇచ్చారు. ఉమ్మడి విశాఖ జిల్లాలోని పెందుర్తి నియోజకవర్గం నుంచి పంచకర్ల రమేశ్, ఎలమంచిలి నుంచి సుందరపు విజయకుమార్, విశాఖ దక్షిణం నుంచి వంశీకృష్ణయాదవ్ లను పిలిచి మాట్లాడి ప్రచారం చేసుకోవాలని చెప్పారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం అభ్యర్థిగా బొలిశెట్టి శ్రీనివాస్, ఉంగుటూరు నుంచి పత్సమట్ల ధర్మరాజు, నరసాపురం నుంచి బొమ్మిడి నాయకర్, భీమవరం నుంచి మంగళవారం పార్టీలో చేరిన పులపర్తి రామాంజనేయులు అభ్యర్థిత్వాలకు ఆమోదం తెలిపారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రాజోలు నుంచి దేవవరప్రసాద్ అభ్యర్థిత్వం ఖరారు చేశారు. తిరుపతి నుంచి ఆరణి శ్రీనివాసులుతో భేటీ అయ్యారు. ఈ స్థానం కూడా దాదాపు ఖరారైనట్లేనని చెబుతున్నారు. ఇప్పటికే పార్టీ తరఫున నిడదవోలు నియోజకవర్గం నుంచి కందుల దుర్గేష్, కాకినాడ గ్రామీణం నుంచి పంతం నానాజీ, నెల్లిమర్ల నుంచి లోకం మాధవి పోటీ చేస్తున్నట్లు పవన్ కల్యాణ్ ప్రకటించిన విషయం తెలిసిందే.



# సినిమాల ఎంపికలో రాజమౌళి సలహా పాటిస్తా
## బాలీవుడ్ బ్యూటి అలియా భట్ వెల్లడి

సినిమాల ఎంపిక విషయంలో తనకు రాజమౌళి సలహా ఇచ్చారని నటి అలియా భట్ తెలిపారు. ఆయన దర్శకత్వంలో 'ఆర్ఆర్ఆర్'లో నటించిన మెప్పించారు అలియా. తాజాగా ఓ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ దర్శకధీరుడు ఇచ్చిన సలహాను పంచుకున్నారు. 'చిత్రాలను ఎంపిక చేసుకొనే విషయంలో నేను మొదటి నుంచి ఒత్తిడికి లోనవుతుంటాను. అదే విషయం రాజమౌళికి చెప్పాను. 'ఏది ఎంచుకున్నా ప్రేమతో చేయండి. అప్పుడు సినిమా ఫలితం ఎలా ఉన్నా ప్రేక్షకులు మీ నటనను ప్రశంసిస్తారు. మీకు కనెక్ట్ అవుతారు. ఈ ప్రపంచంలో ప్రేమతో చేసే పనికి మించిన గొప్పది ఏదీ లేదు' అని ఆయన చెప్పారు. అప్పటి నుంచి అదే పాటిస్తున్నా. ఇండస్ట్రీకి వచ్చిన తొలినాళ్లలో నా వద్దకు వచ్చిన ప్రతి కథకు ఓకే చెప్పేదాన్ని. నిజం చెప్పాలంటే నాకు సహనం తక్కువ. ఇప్పుడు ఆ పద్ధతి మారింది. ప్రేక్షకులకు వినోదాన్ని పంచేందుకు ఎంతకష్టమైన పాత్రనైనా అంగీకరించాలని నిర్ణయించు కున్నా' అని అలియా తెలిపారు. ప్రస్తుతం అలియా ప్రధానపాత్రలో 'జిగ్రా' రూపొందుతోంది.వాసన్ బాలా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. తన ప్రొడక్షన్స్‌పై కరణ్ జోహార్‌తో కలిసి నిర్మిస్తున్న చిత్రమిది. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. సెప్టెంబర్ 27న విడుదల కానుంది. సామాజిక మాధ్యమాల వేదికగా సెట్స్ నుంచి కొన్ని ఫొటోలను అలియా పంచుకోగా అవి ఆకట్టుకున్నాయి.




# ఇలాంటి సినిమా ఎప్పుడూ రాలే
## గామిపై విశ్వక్‌సేన్ వ్యాఖ్య

విశ్వక్ సేన్ హీరోగా తెరకెక్కిన చిత్రం 'గామి' ద్వారా విద్యాధర్ కాగిత దర్శకుడిగా పరిచయమయ్యారు. మార్చి 8న విడుదలైన ఈ చిత్రం పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. తాజాగా తిరుపతి వెళ్లిన విశ్వక్ మీడియాతో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'చాలా రిస్క్ చేసి 'గామి' తీశాం. ఇది కమర్షియల్‌గా హిట్ అయినందుకు చాలా ఆనందంగా ఉంది. మేం ఆరేళ్లు కష్టపడి తీసిన సినిమా ఇది. మా సినిమా నలుగురు పెద్ద మనుషులు చూసి.. మాట్లాడితే బాగుంటుంది. ఇది మన తెలుగు సినిమా. ఇలాంటి చిత్రం ఇప్పటి వరకు రాలేదని గర్వంగా చెబుతాను. మరో 20 ఏళ్ల తర్వాత తెలుగులో ఇలాంటి సినిమా వచ్చిందని గర్వంగా చెప్పొచ్చు. నేను ఓవర్ కాన్ఫిడెన్స్‌తో చెబుతోన్న మాటలు కావు. సినిమా రిలీజైన నాలుగు రోజులకు చెబుతున్నానంటే నాకెంత నమ్మకముందో అర్థం చేసుకోవాలి. కొందరు కావాలనే నెగెటివ్ రివ్యూ ఇస్తున్నారు. ఇదంతా ఎవరు చేస్తున్నారో తెలియదు. వారి గురించి పట్టించుకునేంత సమయం నాకు లేదు' అన్నారు. ఈ చిత్రాన్ని ఆదరించిన ప్రేక్షకులకు విశ్వక్ ధన్యవాదాలు చెప్పారు. ప్రస్తుతం విశ్వక్ సేన్ 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' లో నటిస్తున్నారు. కృష్ణచైతన్య దర్శకత్వంలో ఇది రానుంది. గోదావరి బ్యాక్‌డ్రాప్‌లో యాక్షన్, వినోదం నిండిన కథతో ఈ చిత్రాన్ని తీర్చిదిద్దుతున్నారు. ఇందులో ఆయన పూర్తి మాస్ గెటప్‌లో కనిపించనున్నారు. నేహాశెట్టి హీరోయిన్‌గా అలరించనున్నారు. ఇప్పటికే పాటలకు మంచి ప్రేక్షకాదరణ వచ్చింది. త్వరలోనే ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.



# మమితా బైజు నటన అద్భుతం
## ప్రమలు హీరోయిన్‌కు రాజమౌళి కితాబు

'గిరిజ (గీతాంజలి ఫేమ్), సాయి పల్లవి (ఫిదా ఫేమ్) ఎలా అయితే మ్యాజిక్ క్రియేట్ చేశారో మమితా బైజు అలా చేసింది. ఎంతో చలాకీగా నటించింది'.. 'ప్రేమలు' సక్సెస్ మీట్‌లో యంగ్ హీరోయిన్‌కు డైరెక్టర్ రాజమౌళి ఇచ్చిన ప్రశంస ఇది. అగ్ర దర్శకుడు ఇలా అభిప్రాయం వ్యక్తం చేయడంతో ఇప్పుడు అందరి దృష్టి ఆమెపై పడింది. మలయాళంలో విజయవంతమైన 'ప్రేమలు' సినిమాని అదే పేరుతో రాజమౌళి తనయుడు కార్తికేయ తెలుగులో విడుదల చేశారు. కంటెంట్ బాగుంటే ఏ భాషలో తెరకెక్కిన చిత్రాన్నైనా తెలుగు ప్రేక్షకులు ఆదరిస్తారనేది ఈ సినిమాతో మరోసారి రుజువైంది. నటీనటులు, దర్శకుడు.. అందరూ ఇక్కడి వారికి కొత్తే. కానీ, వారి ప్రతిభ కట్టిపడేసింది. ముఖ్యంగా మమిత అందం, అభినయం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సాఫ్ట్‌వేర్ ఎంఎ÷-లాయ్ రీనూ పాత్రలో ఒదిగిపోయి ఎంతోమందికి అభిమాన నటిగా మారింది. దీంతో, సామాజిక మాధ్యమం ఎక్స్ (ఇంతకుముందు ట్విటర్)లో.. ఆమె గతంలో ఇచ్చిన ఇంటర్వ్యూ క్లిప్పింగ్స్, 'ప్రేమలు'లోని పాటలు, ఆమె ఫొటోలు వైరల్ అయ్యాయి. 'న్యూ క్రష్', 'క్యూట్' అంటూ కామెంట్లు వెల్లువెత్తాయి. నేరుగా తెలుగులో నటించకపోయినా డబ్బింగ్ చిత్రంతో ఇంతటి క్రేజ్ సొంతం చేసుకోవడం విశేషం. ఈ అందాల భామకు కోలీవుడ్‌లో వరుస అవకాశాలు వస్తున్నాయి. జీవీ ప్రకాశ్ కుమార్ సరసనఆమె నటించిన 'రెబల్' మార్చి 22న విడుదల కానుంది. విష్ణు విశాల్ హీరోగా తెరకెక్కనున్న ఓ చిత్రంలో మమిత హీరోయిన్‌గా ఫిక్స్ అయిందని సమాచారం. ఈ బ్యూటీకి 'ప్రేమలు' 16వ సినిమా. మిగిలిన చిత్రాలన్నింటిలో సపోర్టింగ్ క్యారెక్టర్లు ప్లే చేసింది. ఈ ముద్దుగుమ్మ నటించిన తొలి చిత్రం 'సర్వోపరి పలక్కరన్' (2017). ఆమె నటించిన 'హనీ బీ 2: సెలబ్రేషన్స్' అదే ఏడాది విడుదలైంది. 'డాకినీ', 'స్కూల్ డైరీ', 'వికృతి', 'కిలోమీటర్స్ అండ్ కిలోమీటర్స్', 'ఆపరేషన్ జావా' వంటి విభిన్నతరహా కథల్లో భాగమైంది. 'ఖోఖో' (2021) సినిమాలో ఖోఖో గేమ్ టీమ్ కెప్టెన్‌గా వైవిధ్యం ప్రదర్శించి, ఉత్తమ సహాయ నటిగా 'కేరళ ఫిల్మ్ క్రిటిక్స్ అవార్డు' అందుకుంది. గతేడాది 'ప్రణయ విలాసం', 'రామచంద్ర బాక్ అండ్ కో' సినిమాలతో మలయాళ ప్రేక్షకుల్ని అలరించింది. తెలుగు సినిమాలంటే ఇష్టమని, తాను చూసిన తొలి తెలుగు చిత్రం 'మగధీర' అని మమిత ఓ సందర్భంలో తెలిపింది. ఆ చిత్రాన్ని, 'ఈగ'ను ఎన్నోసార్లు చూశానని చెప్పింది. అల్లు అర్జున్ అభిమానినని, ఆయనతో కలిసి నటించే ఛాన్స్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని తన మనసులో మాట బయటపెట్టింది. కేరళలోని కొట్టాయంలో జన్మించిన మమిత ప్రస్తుతం.. సైకాలజీలో గ్రాడ్యుయేషన్ చేస్తోంది. పాఠశాల రోజుల్లో సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుగ్గా ఉండేది. కూచిపూడి నృత్యంలో శిక్షణ తీసుకుంది. అలా ఓసారి స్కూల్‌లో ఇచ్చిన ప్రదర్శనకు సంబంధించిన ఫొటో ఆమెకు 'సర్వోపరి..'లో అవకాశం తెచ్చిపెట్టింది. అలా నటనపై ఆసక్తి లేకుండానే తెరంగేట్రం చేసింది. అప్పుడు తొమ్మిదో తరగతి చదువుతుంది. ఆమె తండ్రి బైజు.. వైద్యుడు. తనలాగే కుమార్తెనూ డాక్టర్‌ని చేయాలనుకున్నారాయన. కానీ, మమితకు అది ఇష్టం లేదట. సినీ రంగంలోనే రాణిస్తానంటోంది.

# రవికుల రఘురామ
## ట్రైలర్ విడుదల

పాజిటివ్ వైబ్ ప్రొడక్షన్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న లవ్ అండ్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ చిత్రం 'రవికుల రఘురామ'.చంద్రశేఖర్ కానూరి దర్శకత్వంలో.. సినిమా నిర్మాణం పట్ల ఎంతో ప్యాషన్ ఉన్న శ్రీధర్ వర్మ సాగి నిర్మిస్తున్నారు. యువ హీరో గౌతమ్ సాగి, అందాల భామ దీప్సిక జంటగా నటిస్తున్న ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ మంచి స్పందనను రాబట్టుకున్న విషయం తెలిసిందే. ఇప్పటి వరకు విడుదలైన 'చందమామే', 'ప్రాణాలే' సాంగ్స్ శ్రోతలని అలరించగా.. తాజాగా మేకర్స్ చిత్ర థియేట్రికల్ ట్రైలర్‌ను విలక్షణ నటుడు విజయ్ సేతుపతి చేతుల మీదుగా విడుదల చేశారు.ట్రైలర్ విడుదల అనంతరం విజయ్ సేతుపతి మాట్లాడుతూ.. ట్రైలర్ చాలా ప్రామిసింగ్‌గా ఉంది. సినిమాపై ఆసక్తిని పెంచేలా ఉంది. మార్చి 15న విడుదల కాబోతున్న ఈ సినిమా పెద్ద విజయం సాధించాలి. అలాగే ఈ సినిమాకు వర్క్ చేసిన నటీనటులు, సాంకేతికనిపుణులందరికీ మంచి పేరు రావాలని కోరుకుంటున్నాను. చిత్ర విడుదల సందర్భంగా మూవీ యూనిట్‌కు అభినందనలు తెలియ జేస్తున్నానని అన్నారు. చిత్ర దర్శకనిర్మాతలు మాట్లాడుతూ.. ట్రైలర్ విడుదల చేసిన విలక్షణ నటుడు విజయ్ సేతుపతికి మా టీమ్ తరపున ధన్యవాదాలు. ఆయన ఇచ్చిన సపోర్ట్‌తో ఈ సినిమా రేంజే మారిపోయింది. ట్రైలర్ ఆయనకు నచ్చినందుకు సంతోషంగా ఉంది. ట్రైలరే కాదు.. సినిమా కూడా చాలా బాగా వచ్చింది. ముఖ్యంగా సంగీత దర్శకుడు సుకుమార్ పమ్మి ఈ సినిమా కోసం ప్రాణం పెట్టేశారు. సినిమా విడుదల తర్వాత ఒక మంచి సినిమా తీశామని మాకు, చూశామని ప్రేక్షకులకు అనిపించేలా.. ఈ సినిమా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నామని అన్నారు.




Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**